విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 06 మే 2025 8 పేజీలు

రామకృష్ణకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయవాడ: వియత్నాం పర్యటన దిగ్విజయంగా ముగించుకుని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ నగరంలోని దాసరిభవన్‌కు సోమవారం విచ్చేసిన క్రమంలో పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయవాడ టాక్సీ సొసైటీ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు కే రామ కృష్ణను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి దిక్సూచి కార్ల్‌మార్క్స్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సోషలిస్టు మేధావి, మహనీయుడు కార్ల్‌మార్క్స్ ప్రపంచ మానవాళికి దిక్సూచి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ప్రపంచ సోషలిస్టు మేధావి కార్ల్‌మార్క్స్ 207వ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు(చిన్న) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ మానవ సమాజ మార్పు కోసం కమ్యూనిస్టు ప్రణాళిక అనేక చిన్న పుస్తకాన్ని మార్క్స్ మిగతా 2 లో ...

ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలి

యువత, మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి

ఎంఎస్ఎంఈ థీమ్ స్టాల్‌ను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా, ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేలా ముఖ్యంగా యువత, మహిళలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సందర్భంగా మిగతా 2 లో ...

కేంద్రం నిఘా వైఫల్యంతో ఉగ్రదాడి

మారుతీ వరప్రసాద్..

విశాలాంధ్ర-దాచేపల్లి : కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యంతోనే జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి జరిగిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ ఆరోపించారు. సోమవారం గురజాల నియోజకవర్గం దాచేపల్లి గ్రామీణ మండలం కేసానపల్లిలో సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జిల్లా కౌన్సిల్ సభ్యుడు మురికిపూడి సర్వయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ అక్కడ జరిగిన ఉగ్ర దాడికి ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తలా రూ కోటి ఇవ్వాలని, బాధిత కుటుంబాల్లో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కేంద్ర ప్రభుత్వం పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. మతాల మధ్య చిచ్చు పెట్టి ముస్లింలు, క్రైస్తవులపై దాడులు చేయిస్తోందని ఆరోపించారు కావున అందరం ఒక్కటిగా ఉండి దేశంలో మత సామరస్యాన్ని కాపాడుకుందామని పిలుపు నిచ్చారు. రెండు భాగాలుగా తీసిన బాహుబలి సినిమా తరహాలో అమరావతిలో రాజధాని పేరుతో రెండుసార్లు ప్రధాని మోదీ వచ్చి శంఖుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఆయన వచ్చి వెళ్ళిన దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు కూడా రూ 1100 కోట్లకు పైగా మిగతా 2 లో ...

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన గుడివాడలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులతో కలిసి గుడివాడ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రధానంగా తాగునీటి సమస్య, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్, డ్రైనేజీ, వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, రహదారులు భవనాలు, పిఎం సూర్యఘర్, ఇళ్ల నిర్మాణాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధనియాల పేటతో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాలలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, అధికారులు క్షేత్రస్థాయిలో మిగతా 2 లో ...

హామీలు అమలులో ప్రభుత్వం విఫలం

-నిరుద్యోగ సమస్యలపై దశలవారి పోరాటం

: పరుచూరి రాజేంద్రబాబు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం, ఎన్నికల హామీలను అమలు చేయడంలో కుటమి ప్రభుత్వం విఫలం చెందిందని చంద్రబాబు 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన మీరే మాట ఇచ్చి మాట తప్పుతారా అని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు ప్రశ్నించారు. సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ విజయవాడ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక హనుమాన్ పేట దాసరి భవన్ లో జిల్లా అధ్యక్షులు కంచర్ల భార్గవ్ అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా రాజేంద్రబాబు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సమయంలో ఎన్నికలకు మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ మానవాళికి దిక్సూచి కార్ల్‌మార్క్స్

రచించారన్నారు. ఆ కమ్యూనిస్టు ప్రణాళిక నేడు దేశంలో అన్ని ఎర్రజెండా లకి ప్రమాణికంగా మారిందన్నారు. అదేవిధంగా దాస్ క్యాపిటల్ అనే మహత్తర గ్రంథాన్ని ప్రపంచానికి అందించారని కొనియాడారు. ఈనాటికీ ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడుపోయిన గ్రంథం ఏదైనా ఉందంటే అది పెట్టుబడి గ్రంథమేనని అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ కార్ల్‌మార్క్స్ రచించిన గ్రంథాలు నేటికీ ప్రపంచ మానవాళికి ఎంతో దోహదపడు తున్నాయని చెప్పారు. కార్మిక, శ్రామిక వర్గానికి ఉపయోగపడేలా పెట్టుబడిదారీ గ్రంథాన్ని రచించారని గుర్తుచేశారు. వారి ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్ల్‌మార్క్స్ స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు చల్లా మరియదాసు, సమితి సభ్యులు ధూపాటి వెంకటరత్నం, పీవీ జగన్నాథం, చెవుల పున్నయ్య, తిరుమల, కోటి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిఘా వైఫల్యంతో ఉగ్రదాడి

ఖర్చు చూపెట్టినట్లు ఆరోపించారు. రాష్ట్ర విభజన, ప్రత్యేక హోదా ఊసే ఎత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు మట్టి, నీళ్ళు, ఇప్పుడు పవన్ కు చాక్లెట్ ఇచ్చి ప్రజలను అవమానించినట్లు చెప్పారు. దాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే సీపీఐ ఏకైక లక్ష్యమన్నారు. మహాసభల ద్వారా వేస్తున్న నూతన కమిటీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సీపీఐ గురజాల నియోజకవర్గం కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, దాచేపల్లి మండల కార్యదర్శి కొమెర వెంకట్రావు, కేసానపల్లి కమిటీ కార్యదర్శి వేమపొంగు ఆనంద్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు, కార్మికులు, కర్షకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలి

జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు ఎంఎస్ఎంఈ థీమ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టర్ స్టాల్‌ను ప్రారంభించి, స్టాల్ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలపై దిశానిర్దేశం చేశారు. పారిశ్రామికరంగానికి సంబంధించిన పథకాలు, కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను పరిశీలించారు. ఆధునిక మార్కె టింగ్ సౌకర్యాలపైనా అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో స్టాల్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఎన్ఎవీ నాంచారయ్య , పీసీబీ ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనచోట్ల ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలని సూచిస్తూ తాగునీటి సమస్యపై ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. గుడివాడ టిడ్కో గృహ సముదాయాలకు తాగునీటి సమస్య ఉందని స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆ సమస్యపై కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. నందివాడ, గుడివాడ మండలా ల్లో చాలామందికి ఉపాధి హామీ పని(జాబు) కార్డులు మంజూరు కాలేదని, కానీ ఇతర దేశాలకు వెళ్లి ఉంటున్న వారి పేర్లు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సిద్ధాంతం, చౌటపల్లి గ్రామాల రహదారులు బాగా దెబ్బతిన్నాయని, గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా వాటికి మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావు కోరారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డీఓ జి.బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్‌రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటి వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, ఆర్అండ్‌బి ఈఈ లోకేష్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన్న నరసింహులు, తదితర శాఖల అధికారులు, హౌసింగ్ డీఈ రామోజీనాయక్, ఏపీ ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, కూటమి నాయకులు దింద్యాల రాంబాబు, బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలులో ప్రభుత్వం విఫలం

ముందు సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ లు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆరు నెలల్లో నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగుల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి పెద్దలు నేడు నిరుద్యోగులకు ఇచ్చినటువంటి మాటను నేడు మరచి పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు, సహాయ కార్యదర్శి శింగం శెట్టి మోహన్ ప్రసాద్, సీరం రవి కుమార్, లాల్ మోహన్, గుంజా క్రాంతి, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

ఫోరెన్సిక్ ఆధారాల సేకరణపై పోలీసులకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నేరం చేసిన నిందితులు తప్పించుకోకుం డా శిక్షపడేలా చూడాలని, ఆధునాతన టెక్నాలజీ సహాయంతో సాక్ష్యాలను సేకరించి విధానాలపై మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ వీక్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో ఫోరెన్సిక్ ఆధారాల సేకరణపై పోలీసులకు అవగాహన కల్పించారు. సోమవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు విజయవాడ ఇన్‌ఛార్జ్ పోలీస్ కమిషనర్ సూచనలతో అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత ఆధ్వర్యంలో సీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు తిరుమలేశ్వరరెడ్డి, ఏడీసీపీ ఎం.రాజారావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ బి.కృష్ణ కిషోర్, వివిఎల్‌వీ.హిమబిందు, ఎండీ.సిద్దిక్, వైద్యులు బి.అవినాష్, రాజ్‌కుమార్, జయప్రకాష్, జే.తనుజా, నిహిత, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

నూతన పత్తి రకం రాశి ఆమేజ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో ప్రఖ్యాతి గాంచిన రాశి సీడ్స్ నూతన పత్తి రకం విత్తం రాశి ఆమేజ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని ఒ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సురేష్‌బాబు మాట్లాడుతూ దేశంలో పత్తి పంట ఎదుర్కొంటున్న సవాళ్ల వాటి పరిష్కార దిశగా రాశి సీడ్స్ కంపెనీ చేస్తున్న పరిశోధనల గురించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కాటన్ మిషన్ రైతులకు మెరుగైన ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సేల్స్ మేనేజర్ వాసుకి వెంకటాద్రి, డివిజనల్ బిజినెస్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, రీజినల్ బిజినెస్ మేనేజర్ డి సాయిచంద్, డివిజన్ క్రాప్ మేనేజర్ యం వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కృషికి దర్పణం భువన సాయిలలిత నాట్య అరంగేట్రం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అభ్యాసం నుంచి పూర్తిస్థాయిలో ప్రదర్శనచేసే స్థితికి రావటం కళలపై వారు చేసిన కృషిని ప్రకటితం చేస్తుంది. ఆ క్రమంలో ప్రఖ్యాత యువ నాట్యాచా ర్యుడు చింతా రవి బాలకృష్ణ సుశిక్షణలో, పర్యవేక్షణలో సోమవారం సాయంత్రం ఘంటసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై మోతుకూరి భువన సాయి లలిత కూచిపూడి నాట్య అరంగేట్రం నాట్యంపై ఆమెకు గల భక్తి, శ్రద్ధ, కృషిని ప్రకటితం చేసింది. సాయి లలిత అరం గేట్రం అద్భుతం అభినంద నలు అందుకుంటూ జరిగి ంది. ప్రదర్శన నాట, రేవతి, హిందోళ, మధ్యమావతి, ధనశ్రీ రాగాలలో నర్తన గణ పతి, చిదంబర స్తవం, పదం, నగుమోము, థిల్లానా అంశా లను ప్రదర్శించిన తీరు ఆమె ఉజ్వల స్థితికి సోపానంగా నిలిచింది. నట్టువాంగం డాక్టర్ చింతా రవిబాలకృష్ణ చేయగా గాత్ర సహకారం సుధా శ్రీనివాస్ అందిం చారు. మృదంగం, వయోలిన్, వేణువులతో హరనాథశాస్త్రి, పి ఆంజనేయులు, కుమార్ బాబులు సహకరించి ప్రదర్శించారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కాపురస్తులు **కోట విజయరామశాస్త్రిగారి సంతతి -1, గోపాలకృష్ణమూర్తి, -2 లలిత గార్లు** మాకు యిచ్చిన నంజాయిషీ మూలముగా తెలుపుచేయునది ఏమనగా. మా క్లయింట్లు తండ్రి తాలుకు ఆస్తికి సంబంధించిన **విక్రయ దస్తావేజు 13.12.2000 (రిజిష్టర్ నెం. 5095/ 2000)** బ్యాంక్ అవసరం నిమిత్తం ఒరిజినల్ దస్తావేజులు, ఇతర రశీదులు, బేతవోలులోని తాతగారి ఇంటినుండి డోర్ నెంబర్ 20/311 నుండి తీసుకొని వెళ్ళుచుండగా పోయినది. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

కోట్ల గోపాలకృష్ణమూర్తి, సెల్. 9885476869

జి.ఎల్.ఎన్.వి అప్పారావు, అడ్వకేట్
సత్యనారాయణపురం, గుడివాడ 521301
కృష్ణాజిల్లా.

మైనర్‌తో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి 20 ఏళ్లు జైలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి న్యాయస్థానం 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధించింది. భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో తన మనువరాళ్లతో ఓ వ్యక్తి నివాసముంటున్నాడు. 2020 జూన్ 13న పెద్ద మనువరాలు అయినా మైనర్ బాలిక(8) ఆడుకుటూ బయట వెళ్లి ఎంతకూ ఇంటికి రాకపోవడంతో చుట్టుప్రక్కల వెతికారు. భవానీపురం ఔట్ ఏజెన్సీ సమీపంలోని ఒక పాడుబడిన ఇంటిలో నివాసించే మట్టి సుబ్బారావు(60) అనే వ్యక్తి బాలికను స్పృహ తప్పేలా చేసి, బాలికతో అసభ్యంగా ప్రవర్తిండగా బాలిక తాత గమంచి పెద్దగా అరినట్లు వెంటనే అక్కడి నుంచి సదరు వ్యక్తి పారిపోయాడు. బాలికను ఇంటికి తీసుకెళ్లి స్పృహలో వచ్చిన తరువాత భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు మట్టి సుబ్బారావు 2020 జూన్ 16తేదీన అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా విచారణ అనంతరం నిందితుడు పై నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్ట్ జడ్జీ వి.భవానీ తీర్పును వెల్లడించారు. బాధిత బాలికకు రూ.5లక్షలు నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీస్ ఆథారిటీ వారిని ఆదేశించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.కృష్ణవేణి, అప్పటి వెస్ట్ ఏసీపీ సుధాకర్, సీయం,ఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు, ప్రస్తుత భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు, సియంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 13 మంది సాక్షులను విచారించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 81 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 81 ఫిర్యాదులు అందాయి. సోమవారం ఇన్‌ఛార్జ్ పోలీస్ కమిషనర్ శ్రేష్టతిపాటి ఆదేశాలతో విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యమాన్ని నిర్వహించారు. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అందులో భూవివాదాలు, ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు 48, భార్యభర్తలు,కుటుంబ కలహాలు 4, మహిళా సంబంధిత నేరాలు 7, దొంగతనాలు 9, గొడవలు 6, ఇతర వివాదాలు 7, మొత్తం 81 ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా సంబంధిత స్టేషన్ స్ ఆఫీసర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఎసిపిసి-1), కె.కె.టవర్స్,
మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారము ఫైనాన్షియల్ అస్సెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ప్రకారం విక్రయానికి సంబంధించిన నోటీసు

ఋణగ్రహీత(ల) చిరునామా: శ్రీ చిమ్మట అనిల్, తండ్రి: శ్రీనివాసరావు, డోర్ నెం.1-1-258, రావిచెట్టు సెంటర్, విద్యాధరపురం, విజయవాడ-520004

సర్ / మేడమ్,

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ది.10-09-2024 నాటికి రూ.28,05,981/- (అక్షరాల ఇరవైఎనిమిదిలక్షల ఐదువేల తొమ్మిదివందల ఎనభైఒక్క రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ది:10-09-2024 న డిమాండు నోటీసును మరియు ది:26-09-2024న పత్రికా ప్రకటన జారీచేయుడమైనది.

మీరు చెల్లింపులు చేయడంలో విఫలమైనందున అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లోని ఆస్థిని ది:26-11-2024న స్వాధీనం చేసుకొనియున్నారు. స్వాధీనత ప్రకటనను రూల్స్ 8(2) ప్రకారం సాక్షి, టైమ్స్ ఆఫ్ ఇండియా సందు ది:01-12-2024న ప్రచురించడం జరిగినది.

మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) ప్రకారం షెడ్యూలలోని ఆస్థులను విక్రయించుటకు మరియు ఖర్చులు, ఛార్జీలు మరియు బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకుకు హక్కు కలదు. దీని ప్రకారం అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్థులను విక్రయించటం కొరకు భావిస్తున్నారు.

ది:10-09-2024 తేది నోటీసులో డిమాండ్ చేసిన విధంగా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించకుంటే దిగువ వివరించిన విధంగా బ్యాంకుకు తనఖా వుంచబడిన ఆస్థిని ప్రజల నుండి టెండర్లను / కొటేషన్లను ఆహ్వానించటం ద్వారా ఈ-వేలం / పబ్లిక్ ఆక్షన్‌లో విక్రయించబడుతుందని తెలియజేయుటమైనది. విక్రయమునకు సంబంధించిన ఆస్థుల వివరములు దిగువ పొందుపరచబడినవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ టౌన్, భవానిపురం, ఆర్‌యస్ నెం.81/3లోని 200 చ॥గ॥లు లేక 167.22 చ॥మీ॥ల స్థలములో నిర్మించిన **శ్రీ సాయి టవర్స్ అపార్ట్‌మెంట్** యొక్క హద్దులు: తూర్పు: యస్.పుల్లయ్య గారి ఆస్థి, దక్షిణం: మునిసిపల్ రోడ్డు, పడమర: చంద్రా కోటేశ్వరరావు గారి ఆస్థి, ఉత్తరం: మాగం ఆంజనేయబాబు గారి ఆస్థి.

షెడ్యూల్-బి: ఎ షెడ్యూల్‌లోని 200 చ॥గ॥లు లేక 167.22 చ॥మీ॥లోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 33.33 చ॥గ॥లు లేక 27.87 చ॥మీ॥లు కలిగిన ప్రస్తుత డోర్ నెం.1-4-249, ప్రస్తుత మునిసిపల్ వార్డు నెం.27, పాత అసెస్‌మెంట్ నెం.31227/5, కొత్త అసెస్‌మెంట్ నెం.335198, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073158498, **శ్రీ సాయి టవర్స్ అపార్ట్‌మెంట్**, ఫ్లాట్ నెం.యస్.యఫ్-ఎ, 2వ అంతస్థు, ఫ్లోర్‌నకు ఉత్తరం వైపు, ప్లింత్ ఏరియా 504.0 చ॥అడుగులు స్టిల్ట్ ఫ్లోర్‌లోని పార్కింగ్ మరియు ఉమ్మడి దారి మరియు ఉమ్మడి హక్కులు కలిగిన ఆస్థికి హద్దులు (సేల్‌డీడ్ నెం.289/2022, తేది:10-01-2022). తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు, ఉమ్మడి దారి, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

తేది :25-04-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకాల వర్షంతో రైతుల అవస్థలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : మండలపరిధిలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చిన ఓగిరాల, పెదఓగిరాల పరిధిలో దాళ్వా సాగుచేసిన రైతులు పంటకోతకోసి ఆరబెట్టిన తరుణంలో ఈదురు గాలులతో కూడిన కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి పోయింది. దీంతో తడిసిన ధాన్యాన్ని కూలీలతో తిరిగి ఆరబెట్టుకుంటూ నానా అవస్థలు పడుతున్నారు. చినఓగిరాలకు చెందిన రైతు యెనిగళ్ల కుటుంబరావు 16ఎకరాల్లో పంట కోత కోసి ధాన్యం రాశిపై ఉండగా వర్షం కురిసి తడిసి పోయింది. గ్రామ వ్యవసాయ సహాయకులు పంట ఈ క్రాప్ చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని కుటుంబరావు ఆవేదన వ్యక్తంచేశారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తిరువూరు: ఏపీఎస్ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎంయుఏ ఎంప్లాయిస్ యూనియన్ సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ కే మాధురి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకి విన్నవించుకున్నారు అలాగే వారి సమస్యలను వినతిపత్రం రూపం లో ఆమెకు అందజేసి వాళ్ల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్ ఎం యు ఏ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ జి.ఎస్.పి.బి రావు మాట్లాడుతూ నాలుగేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని కోరుతూ.గ్యారేజీ కార్మికుల అపరిష్కృత పరిష్కరించాలన్న కార్మికులు. కార్మికుల అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్ వెంటనే ఆపాలన్నారు.114వ జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్ 150 నుండి 400 వరకు చెల్లింపులు చేయాలని కోరారు. 1/2029 సర్కులర్ ను వెంటనే అమలు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఆర్ నాథ్ (సెక్రటరీ), ఆర్ రాజా, డివి రావు (రివిజనల్ అధ్యక్షుడు), టీఎస్ రావు, టి ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బైక్ పైనుండి పడి మహిళ మృతి

విశాలాంధ్ర-ఉయ్యూరు : విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిలో గండిగుంట సెంటర్ వద్ద ఆదివార %శీ% రోడ్డుదా టుతున్న వ్యక్తిని తప్పించే ప్రయత్నంతో బైక్ అదుపుతప్పి పడిపోగా వెనుక కూర్చున మహిళ కిందపడి మృతిచెందిన సంఘటన జరిగింది. పట్టణ ఎస్సై విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నంకు చెందిన గుమ్మడి వీరాస్వామి అతని భార్య భవాని(36) ఆదివారం రాత్రి గుడివాడ నుండి మోటార్సైకిల్పై విజయవాడ వైపు వస్తుండగా గండిగుంట ఫ్లైఓవర్ దాటిన తరువాత దత్తాశ్రమం వద్ద రోడ్డు దాటుతూ ఓవ్యక్తి అడ్డురాగా అతనిని తప్పించే ప్రయత్నంలో మోటార్ సైకిల్ అదుపు తప్పి కింద పడిపోయారు. వెనుక కూర్చున భవానికి తలకు భలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వవైద్యశాలకు తరలించి కేసునమోదుచేసినట్టు ఎస్సై తెలిపారు.

ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సాదిక్

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ సాదిక్ ను డిప్యూటీ ఎంపీడీఓ వంగ శ్రీనివాస్ (వంశీ), సిబ్బంది ముందుగా సాదిక్ కు స్వాగతం సోమవారం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్చార్జి ఎంపీడీఓ గా ఇప్పటివరకు పనిచేసిన పి. మల్లీశ్వరి నుండి సాదిక్ పూర్తి బాధ్యత తీసుకున్నారని అన్నారు.

అవనిగడ్డలో అదనపు జిల్లా కోర్టు

విశాలాంధ్ర-అవనిగడ్డ: గత కొంతకాలంగా అదనపు జిల్లా కోర్టు అవనిగడ్డలో ఏర్పాటు చేయాలని అవనిగడ్డ న్యాయవాదులు చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలితాన్ని ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్టర్ (అడ్మినిస్ట్రేషన్) వారు వెంటనే మచిలీపట్నంలోని 6వ అదనపు జిల్లా కోర్టు ను అవనిగడ్డకు మార్పు చేసి కోర్టు ఫంక్షనింగ్ ప్రారంభించాలని ప్రొసీడింగ్స్ ఇచ్చారు ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని అవనిగడ్డలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన న్యాయవాదులకు మరియు సహకరించిన వారికీ నియోజవర్గ ప్రజలందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజల నుండి అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ డి.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టర్ గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాముతో కలిసి గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలు స్వీకరించారు. గుడివాడ మండలం వలివర్తిపాడు పంచాయతీ పరిధిలో గుడివాడ బైపాస్ రోడ్డు సాయి నిలయం అపార్ట్మెంట్లో 1000 మంది కుటుంబాలకు తాగునీరు, 30వ వార్డు సమస్యలపై కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజాడ నాగరాజు, కొంతమంది కాలనీ కాపురస్తులు ధనియాల పేట కొత్త కాలనీలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పోలీసులకి ఫిర్యాదు చేసిన పోలీసువారినే వారు బెదిరిస్తున్నారని, తమ కాలనీకి రక్షణ కల్పించాలని, తదితర సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో విష్ణుప్రసాద్ తహసిల్దారు రామకోటేశ్వరరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

గుడివాడ డివిజన్లోని క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు కొన్ని ముఖ్యమైన క్రీడల పోటీలు నిర్వహించి గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు ఎన్టీఆర్ స్టేడియం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించుటకు కమిటీ తీర్మానించింది. రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చే విధంగా మారతాన్ పరుగు పందాలను నిర్వహించేందుకు కమిటీ తీర్మానించింది. స్టేడియం కమిటీలో ప్రస్తుతం ఉన్న నిబంధనలు (బైలాస్) ఇతర ప్రాంతాల్లోని స్టేడియంలలో అమలవుతున్న నిబంధనలు అధ్యయనం చేసేందుకు సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని, వారిచ్చే నివేదికను అనుసరించి సవరణలు చేయాలని కమిటీ తీర్మానించింది. ఆర్డిఓ జి.బాలసుబ్రమణ్యం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఝాన్సీలక్ష్మి, స్టేడియం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొబ్బా శ్రీనివాసరావుకు కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-గన్నవరం : టి. జి. వి. ఎస్. గన్నవరం ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బా శ్రీనివాసరావు మృతదేహానికి సోమవారం గన్న వరం సొసైటీపేటలో అంతిమయాత్ర జరిగింది. సొసైటీ పేటలోని స్వగృహంలో సందర్శనార్థం శ్రీనివాసరావు మృతదేహాన్ని ఉంచారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, సామాజిక సేవకులు డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్, రిటైర్డ్ డి.ఇ.యెలినేని శ్రీనివాసరావు, విశ్రాంతి అధ్యాపకులు గడ్డం కోటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం, కంభంపాటి వెంకటేశ్వరరావు, మన్నే సుందరరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి దొంతు చిన్న, ముల్పూరి ఎమ్మెవి యల్ ప్రసాద్, ముల్పూరి మాధవ బొబ్బా, బాబీ సివల్ కాంట్రాక్టర్ బొబ్బా సాంబశివరావు, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, లెక్చరర్లు, పట్టణ ప్రముఖులు, టి. జి. వి. ఎస్ ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు బొబ్బా శ్రీనివాసరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో అధిక సంఖ్యలో జనాలు పాల్గొని శ్రీనివాసరావుకు కడసారి వీడ్కోలు పలికారు. గన్నవరం స్మశాన వాటికలో ఆయన భౌతిక కాయానికి అంతిమక్రియలు జరిగాయి.

ఏపీటీఎఫ్ నేతల నిరసన

విశాలాంధ్ర-కూచిపూడి : ఏపీటీఎఫ్ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో తమ సుదీర్ఘ సమస్యల పరిష్కారంకోసంనిరసన కార్యక్రమమాన్ని సోమవారం ఉపాధ్యాయులుమొవ్వ తహశీల్దార్ కార్యాలయం వద్దఏపీడిఎఫ్ జిల్లా, మండల నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమొవ్వ, ఘంటసాల,చల్లపల్లి మండలాల సభ్యులు పాల్గొన్నారు. జిల్లాకార్యదర్శి ఆలూరిసురేష్. మండల శాఖ ప్రధాన కార్యదర్శులుబిమాణిక్యాల రావు(మొవ్వ)పి.దుర్గాప్రసాద్, (చల్లపల్లి), టీచర్స్ సొసైటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, మొవ్వ మండల ఉపాధ్యక్షులు యల్.శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఇ.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో అసంబంధ విధానాలు విడనాడాలని, రాష్ట్రమంతటా ఏకరీతి పదోన్నతుల సీనియారిటీ జాబితాలను తయారు చేయాలని, అన్ని పాఠశాలలలోమాతృభాష మాధ్యమంలోనే బోధన కొనసాగించాలని, సి.పి.ఎస్, జి.పి ఎస్,లను రద్దు చేయాలని,మెమో 57 ప్రకారం డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్,విధానాన్నిపునరుద్ధించాలని,12వ పి ఆర్ సికమీషన్ వేయించితక్షణమేఐఆర్. విడుదల చేయాలని, 11వపిఆర్ సి.బకాయిలు విడుదల చేయాలని, ప్రభుత్వం ఇవ్వవలసిన అన్నిరకాల ఆర్థిక బకాయిలు విడుదలచేయాలనేసమస్యల పరిష్కారం నిమిత్తం ప్రారంభమైన ఈ ఉద్యమం ఈనెల 14వ తేదీ వరకు కార్యాచరణ నిర్వహించనున్నట్లు నేతలు ప్రకటించారు. తహశీల్దార్ కే మస్తాన్కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-గంపలగూడెం: భారత కమ్యూనిస్టు పార్టీ చెన్నవరం గ్రామ శాఖ మహా సభ నండ్లు .వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ చెన్నవరం గ్రామ శాఖ 60 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ శాఖ కొనసాగుతుంది. అమరులు వెంకటరత్నం, ఏసోబు, ఆధ్వర్యంలో శాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శాఖలో భూ పోరాటం నిర్వహించి పేదలకు సాగులో ఉన్న చెన్నవరంలోని అందరికీ ఇళ్ల స్థలాలు కోసం అనేక ఉద్యమాలు,పోరాటం నిర్వహించి పేదలకు సాగు భూమిని అందించిన ఘనత సిపిఐ పార్టీ దన్నారు. కేంద్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు ఆచరణలో పెట్టలేదని, పేదలకు అందాల్సిన పథకాలు ఇంతవరకు వారి చెరువు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శిషేక్. నాగుల మేరా, మాట్లాడుతూకేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే వేలాది ప్రభుత్వ అనుబంధ సంస్థలను ప్రైవేటీకరణ చేశారు. అలాగే వేలాదిమంది కార్మికులను, వారి కుటుంబాలను రోడ్డున పడేసిన మోడీ ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న నరేంద్ర మోడీ ఇకనైనా ఇలాంటి ఆలోచనలు మానుకోవాలని అన్నారు.అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టి డ్రైనేజీ నిర్మాణాన్ని, అన్ని మారుమూల ప్రాంతాలకు మంచినీటి సమస్యను తీర్చాలని, నిధుల ఏర్పాటు చేసి, అర్హులైన వారందరికీ మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే నిర్మాణం చేపట్టాలి, కాలనీ నిర్మాణానికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇసుక, ఇనుము,సిమెంట్ మొదలకు మెటీరియల్ ఉచితంగా అందించాల నీ డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన శాఖ కార్యదర్శిగా నండ్రు. వెంకటేశ్వర్లు ,9 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో నండ్రుల లాజరు, రమేష్, రామస్వామి తదితర గ్రామ పార్టీ సభ్యులు లు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండల స్థాయిలో ఈనెల 11వ తేదీన విస్సన్నపేటలో నిర్వహించనున్న సీపీఐ సీపీఐ మండల రెండవ మహాసభను జయప్రదం చేయాలని కార్యదర్శి ఎం.త్యాగరాజు పిలుపునిచ్చారు. తాతకుంట్ల పంచాయతీ పరిధిలోని మిట్టగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల మహాసభలో మండల, తిరువూరు నియోజకవర్గ, జిల్లాస్థాయి నాయకత్వం పాల్గొని సమస్యల పరిష్కారానికి చేయాల్సిన పోరాటాలపై మార్గనిర్దేశం చేయనుందని వివరించారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారం దిశగా చేపట్టనున్న పోరాటాలను ఆయన వివరించి, అనంతరం గ్రామశాఖ బాధ్యుల ఎన్నిక నిర్వహించారు. గ్రామశాఖ కార్యదర్శి పతకమూడి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ కార్యదర్శిగా మేడా వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఉపాధి హామీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రతి పేద కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా రెండు వందల రోజుల పనిదినాలు కల్పించాలని రైతు సంఘ జిల్లా నాయకుడు కె.శివ నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. సోమవారం ఉపాధి హామీ పథకం కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీలు వారి డిమాండ్ లు నెరవేర్చాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకాన్ని విడతల వారీగా ఎత్తివేయాలని ప్రణాళికలు రూపొందిస్తోందని కూలీలు రోడ్డున పెడతారని దీనిని సమిష్టిగా అడ్డుకుంటామని అన్నారు. అప్పట్లో కమ్యూనిస్టులు డిమాండ్ మేరకు 2005లో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రూపొందించిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరం మొత్తం మీద 40-50 రోజుల మించి ఎవ్వరికీ పని రావడం లేదని, వేతనాలు నెలలు తరబడి పెండింగ్ లో ఉంటున్నాయని అన్నారు. కార్మికులకు ఎక్కడా మెడికల్ కిట్లు అందుబాటులో లేవని తెలిపారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, 20 గ్రూప్ లు దాటిన గ్రామాల్లో అదనంగా మరోక ఫీల్డ్ అసిస్టెంట్ ఇవ్వాలని, పనిదినాలు 200 రోజులు, కనీసం వేతనం రూ.600లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐనంపూడి వెంకటేశ్వర రావు నిరసన లో పాల్గొన్న పలువురు మహిళలు.

గ్రంథాలయానికి కంప్యూటర్ వితరణ

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులలో భాగంగా హాజరవుతున్న విద్యార్థులకు డి.సీత రమాదేవి జ్ఞాపకార్థం, భర్త రిటైర్డ్ సౌత్ సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న హైదరాబాద్ వాస్తవ్యులు డి.రమణరావు పెనుగొలను గ్రంథాలయానికి రూ.10,350 విలువైన కంప్యూటర్‌ను సోమవారం బహుకరించారు.

మీకోసంలో అర్జీలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను సహాయ కలెక్టర్ ఫర్హీన్‌జైద్, డీఆర్ఓ కే.చంద్రశేఖరరావు, కేఆర్ఆర్సీఎస్డీసీ శ్రీదేవి, ఆర్డీఓ కే.స్వాతి, మెప్మా పీడి సాయిబాబు కలిసి స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మీకోసం కార్యక్రమంలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ రహితమైన గుడ్డ సంచులను ఆవిష్కరించి పంపిణీ చేశారు.

వైద్యారోగ్యశాఖలో నిలిచిన పదోన్నతులు

విశాలాంధ్ర-విస్సన్నపేట : అనుభవ ధృవీకరణలు లేకుండా వైద్యారోగ్యశాఖలో పదోన్నతులు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన కథనంపై ప్రభుత్వం స్పందించింది. గ్రామ సచివాలయాల్లో 2019లో ఏఎన్ఎంలుగా సరైన అనుభవ ధృవీకరణలు (అప్రెంటిస్ సర్టిఫికెట్లు) లేకుండానే అడ్డదారిలో పెద్దసంఖ్యలో ఉద్యోగాలు పొందారు. అప్పటి ప్రభుత్వం హడావిడి నియామకాలు చేయగా, నాటి నుంచి వీరి ధృవీకరణలపై ఎటువంటి విచారణ లేకపోవటంతో ఉద్యోగులుగా కొనసాగుతూ, ప్రస్తుతం నేరుగా వైద్యారోగ్యశాఖ పరిధిలోని ప్రాథమిక ఉపకేంద్రం ఏఎన్ఎంలుగా పదోన్నతి పొందేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఈ విషయమై గత నెల 24వ తేదీన 'విశాలాంధ్ర' పత్రికలో 'తప్పులు సరి చేస్తారా..?' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. అప్పటికే వైద్యారోగ్యశాఖ అధికారులు పదోన్నతులు వచ్చినవారి జాబితా ప్రకటించారు. విశాలాంధ్రలో ప్రచురితమైన కథనంతో స్పందించిన ప్రభుత్వం, ఉన్నతాధికారులు చొరవ తీసుకోవటంతో పదోన్నతి ఆదేశాలను నిలిపివేశారు. పదోన్నతి ఆదేశాలు నిలిచిపోవటంపై వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సంఘం నేతలు ఉన్నతాధికారులను కలిసి విచారించగా, విశాలాంధ్ర పత్రికలో వచ్చిన కథనం, కథనం అనంతరం వచ్చిన మరికొన్ని ఫిర్యాదుల కారణంగా నిలిపివేస్తున్నట్లు తెలుపగా, వారు క్రిందిస్థాయి ఉద్యోగులకు తమ వాట్సప్ గ్రూప్‌ల ద్వారా ఈ సమాచారం అందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -కూచిపూడి : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మొవ్వ మండల కమిటీ ఆధ్వర్యంలో మొవ్వ ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారంధర్నానిర్వహించి మండల పరిషత్ పరిపాలన అధికారి ఎన్.శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అన్ని గ్రూపులలో పనిచేస్తున్న కార్మికులందరికీ కులాలకు అతీతంగా వంద రోజులు పని కల్పించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వేసవి కాలంలో కార్మికులకు వేసవి అలవెన్సులు పునరుద్ధరించాలని, గ్రూపుకు 20 మంది చొప్పున మేట్ల వ్యవస్థను కొనసాగించాలని, 20 గ్రూపులు దాటిన గ్రామాలలో మరొక ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకంలో ప్రారంభంలో ఉన్న జంగిల్ క్లియరెన్స్, కచ్చా డ్రైనేజీ పూడిక తీయడం, శ్మశానాల అభివృద్ధి పరచటం తదితర పనులను పునరుద్ధరించి అదనపు పని దినాలను పెంచాలని కోరుతూ, పార్లమెంట్ కమిటీ ఆమోదించిన సిఫారసులు అమలు చేయాలని, కనీస వేతనం రూ.600, 200 రోజులకు పని దినాలు పెంచాలని, నినాదాలతో ధర్నా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు, శ్రీనివాసరావు, పి వెంకటేశ్వరరావు, శీలం బాబురావు, అనిల్ బాబు తో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామీణ శ్రామికులు వెంకటేశ్వరమ్మ ,లింగమ నేని వెంకటేశ్వరరావు , లాజర్, శ్రీ రావమ్మ ,సుభాషిని, దుర్గారావు, ఆదినారాయణ, రామకృష్ణ, చంద్ర కుమారి, బాలమ్మ, రజిని, వజ్రమ్మ వీరబాబు,రాజులపాటి వెంకటేశ్వరరావు, కాకి రాజశేఖర్, కమిటీ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

జనన ధృవీకరణ పత్రాలను జారీ చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అపార్ కార్డులు ఇస్తున్న నేపథ్యంలో జనన ధృవీకరణ పత్రాలు అవసరం అవుతున్నాయని, వీటి జారీలో జాప్యంలేకుండా చూడాలని,మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగపాడు అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేయాలని ఎల్టా ప్రతినిధి యం. రాం ప్రదీప్ సోమవారం ఆర్. డి. ఓ కె. మాధురిని కోరారు. ఆర్. డి. ఓ కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రాన్ని ఆయన అందజేశారు. వీలైనంత మేరకు వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆర్.డి.ఓ,కె మాధురి తెలిపారు.

బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు: ఉపాధిహామీ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించి, ప్రతికార్డుకు వంద రోజుల పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎ.తిరుపత య్య డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కార్మికల సమస్యలు పరిష్కారం కోరుతూ వ్యవసా య కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద కొద్దిసేపు ధర్నాచేసి, కార్యాలయ సూపరింటెండెన్టుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ, ఉపాధికూలీలకు వేతనాలు సకాలంలో రాకపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతుందని, వ్యవసాయ పనులు కూడా తగ్గిపోవడంతో ఇబ్బం దిపడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లిం చి, వేతన స్లిప్పులు ఇవ్వాలన్నారు. చట్టప్రకారం వందరోజుల పనిదినాలు కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ధరఖాస్తుచేసుకున్న వారికి కొత్త జాబ్కార్డులు ఇ వ్వాలని, ఉమ్మడి కార్డులో వివాహం అయిన వారిని విభజించి కొత్తకార్డులు ఇవ్వాలని, పనిప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి, గాయపడిన వారికి వెంటనే వైద్య సహాయ అందజేయాలని డిమాండ్ చేశారు. బి. రాజేష్, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కార్మికులకు కనీస వేతనం పెంచాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ మీకోసంలో అధికారులకు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణ రావు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.35 వేలు నిర్ణయించాలని, కనీస వేతన బోర్డును తక్షణమే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆకాశాన్ని అంటుతున్నధరలు, విద్య, వైద్య శాస్త్ర, సాంకేతికాభివృద్ధితో పెరుగుతున్న అవసరాలు, ఇంటి అద్దెలు, తదితర అవసరాలను పరిగణనలోకి తీసుకుని, ఒక కుటుంబం గౌరవ ప్రదంగా జీవించాలంటే నెలకు కనీసం రూ.35 వేలు అవసరమని అవుతాయని ఆయన వెల్లడించారు. కార్మికసంఘాలతో సంప్రదింపులు జరిపి, కనీస వేతనాలను తక్షణమే ప్రకటించాలని, కార్మికశాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్ట పరిచి కనీసవేతన చట్టాల అమలు చెయ్యాలని ఆయన అన్నారు. అనేక రాష్ట్రప్రభుత్వ శాఖలలో 12 మాసాలకు పైగా వేతనాలు చెల్లింపులు బకాయి ఉన్నాయని దీనివల్ల కార్మికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన తెలిపారు. వెంటనే కార్మికుల వేతన బకాయిలన్నిటిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర-పెదన : పెదన పట్టణం 1వ వార్డు పాత పైడమ్మ కాలనీ ప్రజలు కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి, ప్రసాద్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ 2008లో ఇందిరమ్మ పేదల నివాస గృహాలు అనాధికారకంగా మంజూరైనప్పటికీ పాత పైడమ్మ కాలనీ ప్రజల నివాసితులకు 16 ఏళ్ళు దాటిన ఇప్పటికీ సరైన రోడ్లు మరియు విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కాలనీలో ఉంటున్న అన్ని గృహాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని వారు కోరారు. ఏ కార్యక్రమంలో కారుపర్తి హరి, తాళ్ల బాలాజీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి



విశాలాంధ్ర-కూచిపూడి : స్థలాలను ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకోవటానికి చర్యలు చేపట్టాలని మీకోసం కార్యక్రమంలో సోమవారం కూచిపూడిలోని లబ్ధిదారులు కొందరు నడ బుజ్జి ఆధ్వర్యంలో తహశీల్దార్ మస్తాన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

కోడూరు శ్మశాన వాటిక అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజల సౌకర్యార్థం సుమారు రూ.4 లక్షలతో కోడూరు నరసంహపురం రోడ్డులన శ్మశాన వాటిక అభివృద్ధి, మౌలిక వసతుల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. సోమవారం శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు జూపూడి సుభాష్ చంద్రబోస్‌కు కోడూరు గ్రామానికి చెందిన కొమ్మూరు పేరేశ్వరరావు రూ.10 వేలు విరాళాన్ని అందించారు. పేరేశ్వరరావును కమిటీ సభ్యులు అభినందించారు.

కేసానపల్లి సీపీఐ కార్యదర్శిగా వేమపొంగు

విశాలాంధ్ర - దాచేపల్లి : సీపీఐ కేసానపల్లి గ్రామ కార్య దర్శిగా వేమపొంగు ఆనంద్ కుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ శ్రేణు లు సమావేశమై మహాసభను నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా గను పల్లి రత్తయ్య, కోశా ధికారిగా మీసాల రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా మురికిపూడి సర్వయ్య, శ్రీపతి కోటేశ్వరరావు, కొర్ర పాటి రాయన్న, మురికిపూడి ఏలియా, వినుకొండ కాశమ్మ, పొట్లసిరి లింగమ్మ, దుర్గం దాసు, మేడిశెట్టి అప్పారావు, వెన్న సుగుణమ్మ, మురికిపూడి జరోహాత్‌తో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

విద్యార్థి వికాస వాహిని ప్రతిభా పురస్కారానికి విద్యార్థిని నాగూర్‌బీ ఎంపిక

విశాలాంధ్ర -పెదకూరపాడు: మండలంలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్.నాగూర్ బీ గ్రామీణ ప్రాంత పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనపరిచి, విద్యార్థి వికాస వాహిని(వి.వి.వి) సంస్థ ఇచ్చే ప్రతిభా పురస్కారానికి ఎంపికైంది. ఈ ప్రతిభ పురస్కారాన్ని విశ్వకవి రవీంద్రుని 165 వ జయంతి రోజైన ఈ నెల 7వ తారీఖు బుధవారం విజయవాడలోని రామమోహన గ్రంథాల యంలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ, ప్రస్తుత శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ప్రపంచ తెలుగు రచయితల సంఘ అధ్యక్షుడు గుత్తి కొండ సుబ్బారావు, ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ జి.వి.పూర్ణ చందు, విద్యార్థి వికాస వాహిని సంస్థకి చెందిన వేములపల్లి కేశవరావు, మర్రి శ్రావణి తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తారు. జి.రామరత్నం చారిట బుల్ ట్రస్టు సహకారంతో ఈ మెరిటోరియస్ అవార్డులను విద్యార్థి వికాస వాహిని సంస్థ వారు అందజేస్తున్నారు.ఈ పుర స్కారానికి ఎంపికైన నాగూర్ బిని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, పీసి చైర్మన్ జి.పున్నారావు సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అభినందించారు.

పాకాలను సత్కరించిన బీసీ నేత కేసన శంకరరావు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: భార తీయ జనతా పార్టీ తర పున రాజ్యసభ సభ్యునిగా పాకాల వెంకట సత్యనారా యణ ఎన్నికై, సోమవారం ధృవీ కరణ పత్రాన్ని తీసుకున్న సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సం క్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు వారిని సచి వాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, బొకే నిచ్చి, శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. పేదలు, బడుగు-బలహీన వర్గాల ప్రతినిధిగా, అత్యు న్నత చట్టసభ రాజ్యసభకు ఎన్నికైన పాకాలకు, ఎంపిక చేసిన బీజేపీ అధిష్టానానికి శంకర రావు ధన్యవాదాలు-శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకా రాంగోపాల్ గౌడ్, వీరంకి రంగారావు, తాత సాంబశివరావు, తుళ్ళూరు శ్రీనివాస రావు, చెన్ను శ్రీనివాసరావు, బెల్లంకొండ సురేష్, వాకా సాంబ శివరావు తదితర బీసీ నేతలు పాల్గొని ఎంపీ సత్యనారాయణను ఘనంగా సన్మానించారు.

నేడు శంకర్‌విలాస్ ఆర్వోబి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - గుంటూరు సిటీ : శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణానికి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి , గుంటూరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చేతులమీదుగా బుధవారం ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన జరుగుతుంది. గుంటూరు ఏసి కళాశాల ఎదురుగా జరగబోవు ఈ శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర మంత్రులు, బి సి జనార్దన రెడ్డి, నాదెండ్ల మనోహర్ లు, జిల్లాపరిషత్ చైర్పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, గళ్ళా మాధవి, బూర్ల రామాంజనేయులు మొదలగు వారు హాజరు కానున్నారు.

కనీస వేతనం రూ.35 వేలు ఉండాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: నిత్యం పెరుగుతున్న ధరలు, నలుగురు సభ్యులు గల కుటుంబ అవసరాలు, కార్మికులకు గౌరవప్రద మైనజీవితం, తదితర అంశా లన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కనీస వేతనం రూ .35000 ఉండాలని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్య దర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 35వేలు ఉండాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసా మాట్లాడుతూ రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును నియమించాలని, సంవత్స రాల తర బడి బకాయిపడి ఉన్న వేతనాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని, క్రమం తప్పకుండా, ఒకటో తేదీనే వేత నాలు చెల్లించా లని డిమాండ్ చేశారు. గత ఏడాది ఏడా ది నవంబర్‌లో బెంగుళూరు, ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఏఐటీయూసీ వర్కింగ్ కమిటీ కనీస వేత నాల సమస్యపై తీవ్రంగా చర్చించి, ఆందోళన లకు పిలుపునిచ్చిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు రంగయ్య, వైదన వెంకట్, సిహెచ్ సత్యనారాయణ రాజు, దాసరి వర హాలు, ప్రసన్న కుమారు, గిరి శివ, వెంకట్ రెడ్డి, డేవిడ్, దీనమ్మ, అనిల్ రాజా. నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 77 ఫిర్యాదులు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 77 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యా దులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్క రించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదు దారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్దిష్ట గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు సూచించారు.

సామాజిక శాస్త్రవేత్త సోషలిస్టు విప్లవకారుడు కార్ల్‌మార్క్స్

విశాలాంధ్ర - మంగళగిరి : సామాజిక శాస్త్రవేత్త సోషలిస్ట్ విప్లవకారుడు కార్ల్‌మార్క్స్ 207వ జయంతిని సోమవారం మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలతో నివాళులర్పించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య, పట్ట ణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లా డుతూ మార్క్స్ సిద్ధాంతాలు భారతదేశంలో ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్‌లో భూ సంస్కరణ ఉద్యమాలకు ప్రేరణగా మారా యన్నారు. కార్మిక ఉద్యమాలకు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. మార్క్స్ జీవనం, సిద్ధాంతాలు ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం కమ్యూనిజం ఉద్యమాలకు పునా దిగా మారాయని తెలిపారు. సోషలిస్ట్ సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొని యాడారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వర రావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్య నారా యణ, సీపీఐ ఇందిరానగర్ శాఖ కార్యదర్శి ఉడత శ్రీని వాసరావు, 17వవార్డు కార్య దర్శి గండికోట దుర్గా రావు, రంగా, బాపనపల్లి వెంకటే శ్వరరావు, రాచకొండ శివ, తాడిపోయిన నరేంద్ర, గోహర్ జానీ పాల్గొన్నారు.

తాడేపల్లిలో కార్ల్‌మార్క్స్ జయంతి

విశాలాంధ్ర - తాడేపల్లి : కార్ల్‌మార్క్స్ 207వ జయంతి సందర్భంగా సోమవారం తాడేపల్లి సీపీఐ కార్యాలయం(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్)లో సీపీఐ నాయకులు మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సీపీఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే కార్ల్‌మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కం చర్ల కాశయ్య మాట్లాడుతూ కార్మికుల కోసం, వారి సమస్యల పరిష్కారానికి పోరాడిన కార్ల్‌మార్క్స్ ఆశయా లను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామన్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు జరపడానికి తాము నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కష్టజీ వులు కోరుకునే సమాజం కోసం, మార్క్స్ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్య దర్శి తుడిమెల్ల వెంకటయ్య, మానికొండ డాంగే, షేక్ బాషా, ప్రసాద్, శీలం శ్యామ్, లక్ష్మణ, లక్ష్మీ తిరుపతమ్మ, హరికృశ్రీ, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

8న ధ్వజస్తంభ పునఃప్రతిష్ట

విశాలాంధ్ర - పొన్నూరు : గుం టూ రు జిల్లా పొన్నూరు పట్టణంలో ఆధ్యాత్మిక శోభన చాటు తూ శ్రద్ధ భక్తులతో వెలసిన శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 8వ తేదీన ధ్వజస్తంభ పున :ప్రతిష్ట మహోత్సవం జరుగునని ధ్వజ స్తంభ దాతలు, నిర్వాహకులు తాడేపల్లి సత్యమూర్తి దంప తులు సోమవారం మీడియాకు తెలి పారు. ఈ కార్యక్రమం లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే ధూళి పాళ్ల నరేంద్ర కుమార్, ప్రముఖులు ఈ కార్య క్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా కార్ల్‌మార్క్స్ జయంతి

విశాలాంధ్ర - పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకాని సీపీఐ ఆధ్వర్యంలో కార్ల్ మార్క్స్ 207వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పు ప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కార్ల్‌మార్క్స్ పెట్టుబడి దారీ వ్యవస్థకి భిన్నమైన రీతిలో క్యాపిటల్ గ్రంథాన్ని రచించి ప్రపంచానికి అందించిన మహావ్యక్తి అని, ప్రపంచ దేశాలు ఆ గ్రంథాన్ని ఆచరిస్తూ ఆమోదయోగ్యమని తెలియ జేస్తున్నా యన్నారు. ప్రకృతి వనరులపై దేశంలో పుట్టిన ప్రతిఒక్కరికి సమానంగా హక్కు ఉందని శతాబ్దాల నాడే తెలియజేసిన మహాపురుషుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టిన్, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జాస్తికి అవార్డులు రావడం అభినందనీయం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం: అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమ రావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనే యులుకు ఉగాది పురస్కారం, దేశ్ రత్న అవార్డులు రావడం అభినందనీయమని గుంటూరు నగర సంగీత, సాంస్కృతిక కళాకారుల ఐక్యవేదిక కొనియాడింది. ఈ మేరకు సోమ వారం సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల గోపి కుమార్, మిరియాల ప్రసాద్‌లు స్థానిక భారత్ పేట సేవా సదన్ కార్యాలయంలో డాక్టర్ జాస్తి వీరాంజనేయులకు మెమొంటోను అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, గాదె రత్నారెడ్డి, అదనపు సంచాలకులు ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ పాఠశాల విద్యాశాఖ రాసంశెట్టి నరసింహారావు, కంబాల బాబురావు, పెళ్లూరు కృష్ణారావు, అబ్దుల్ ఖాదర్, కొల్లూరు శివప్రసాద్, బివిస్ పోతురాజు, ఆర్వీఎల్ నరసింహారావు, కుమార శేకర్, జమదగ్ని, కందుల సైదియా, మధులాల్ కిషోర్, దేగల వెంకటేశ్వరరావు, బండి రామప్రభు, శెట్టి సాం బయ్య ఆచారి, చిప్పి, ఇస్మాయిల్, అయూబ్ ఖాన్, పాల్గొని జాస్తి వీరాంజనేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏపీటీఎఫ్ నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర - పొన్నూరు : ప్రభుత్వం విద్యారంగంలో అవలంబిస్తున్న అశాస్త్రీయ అసంబద్ధ విధానాలకు నిరసనగా రాష్ట్ర ఏపీటీఎఫ్ సంఘం పిలుపుమేరకు సోమవారం పొన్నూరు ఏపీటీఎఫ్ సంఘం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేసి తహసిల్దార్ మహమ్మద్ జియా ఉల్‌హక్ వినతిపత్రం అందించారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మోదీ పర్యటన నిరాశ, నిరుత్సాహాన్ని మిగిల్చింది

విశాలాంధ్ర - తాడేపల్లి : ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన నిరాశ, నిరుత్సాహాన్ని మిగిల్చిందని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. సోమవారం తాడేపల్లి సీపీఐ కార్యాలయం(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్)లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య మాట్లాడుతూ అమరావతికి నిధుల ప్రకటన లేకపోవడం ప్రజల్లో నిరుత్సాహాన్ని నింపిందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2105 అక్టోబర్ 22న ఇదే అమరావతికి తొలిసారి శంకుస్థాపనకు వచ్చినప్పుడు కనీసం మట్టి, నీళ్లు అయినా తెచ్చారని, ఈసారి అది కూడా లేదని కేవలం మాటలతో మెస్మరైజ్ చేయడానికే వచ్చినట్టుందని అన్నారు. మోదీ తన పర్యటనలో సుమారు రూ.60 వేల కోట్ల అమరావతి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన ప్రకారం నూతన రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ఇప్పుడా ప్రస్తావన లేకుండానే మోదీ ప్రసంగం ముగిసిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, కడప ఉక్కు పరిశ్రమ వంటి హామీలపై మోదీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని అన్నారు. ప్రధాని మోదీ మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని మాటలతో మోసం చేశారన్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు ఇప్పిస్తానని చెప్పారు తప్ప కేంద్రం నుంచి గ్రాంట్స్ ఇస్తానని చెప్పలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెళ్ల వెంకటయ్య, మానికొండ డాంగే, బాషా, శ్యామ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నియంతపాలన

విశాలాంధ్ర-నరసరావుపేట: నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలం బుచ్చిపాపన పాలెం గ్రామం కేవలం తన సొంత గ్రామమైనందున,ఆ గ్రామానికి వేసవి కాలంలో గుక్కెడు మంచినీళ్లు సైతం ఇవ్వకుండా ఈ కూటమి ప్రభుత్వ పెద్దలు ఇబ్బందులు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఈ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత నాలుగు నెలల నుంచి బుచ్చిపాపనపాలెం గ్రామంలో ప్రజలకు మంచినీళ్లు ఇవ్వకుండా, సానిటేషన్ చేయకుండా, రాత్రివేళ కనీసం కరెంటు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. గతంలో శానిటేషన్ వర్క్ చేయటానికి గ్రీన్ అంబాసిడర్లను పంచాయతీల్లో నియమించామని ,ఇప్పుడు వాళ్ళని తీసేసి వేరే గ్రామస్తుల ద్వారా పనులు చేయిస్తామని చెబుతున్నారని, అది కూడా నాలుగు నెలల నుంచి చేయడం లేదని, మా గ్రామంలో మంచినీరు ఇవ్వటానికి ఎటువంటి ఇబ్బంది లేదని, ఆరు ఎకరాల మంచినీటి చెరువు ఉందని,గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఉందని, పైప్ లైన్లు కూడా ఉన్నాయని, కేవలం బటన్ వేస్తే నీళ్లు వస్తాయని ,కానీ ఉద్దేశపూర్వకంగా నా సొంత గ్రామమైనందువల్ల ,ఏకపక్షంగా వైఎస్ఆర్ పార్టీకి ఈ గ్రామం చేసిందని ,ఒక కక్ష సాధింపు ధోరణితో ఈ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తూ, కేవలం గ్రామానికి గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.

జనగణనలో కులగణన చారిత్రక నిర్ణయం

విశాలాంధ్ర - తాడేపల్లి : జనగణనలో కులగణన చారిత్రక నిర్ణయమని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దాసబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. సోమవారం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని, దీని వలన దేశంలో ఉన్న అన్ని కులాల జనాభా శాతంతో పాటు రాజకీయ, సామాజిక సమన్యాయం జరుగుతుందన్నారు. కులగణనకు మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన అభినందించారు. ఇది సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులందించడంలో సహాయపడుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండవ గోపాలరావు, మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గోలి శౌరి పాల్గొన్నారు.

విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : పాత మంగళగిరికి చెందిన షేక్ రిహాన్ అనుకోని పరిస్థితులలో బాణాసంచా పేలి 80 శాతం వరకు ఒళ్లంతా కాలిపోయి కన్ను కూడా ఇన్ఫెక్షన్ అయ్యి బాబు అనారోగ్యం వలన తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని విజయ హెల్త్ కేర్ ట్రస్ట్‌కి సమాచారం తెలపగా బాబు పరిస్థితి తెలుసుకున్న ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ దాతల సాయంతో ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు సోమవారం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయం కూడా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ కొల్లి లక్ష్మీ, ట్రస్ట్ వలంటీర్స్ పాల్గొన్నారు.

మాతా శ్రీ సంక్షేమ శాఖకు శిశువు అప్పగింత

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 4వ తేదీన పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రులో అప్పుడే పుట్టిన మగశిశువును పంట పొలాల్లో వదిలి వెళ్లిన నేపథ్యంలో శిశువును పొన్నూరులోని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ వైద్య పరీక్షలు చేసి సంరక్షణలో ఉంచారు. సోమవారం శిశువును పొన్నూరు ఐసీడీఎస్ సిబ్బందికి అప్పజెప్పారు. గుంటూరు శిశు సంరక్షణ కేంద్రానికి శిశువును తరలిస్తున్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పిల్లల అధ్యయ నిపుణురాలు డాక్టర్ షేక్‌రేష్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ రామకోటయ్యకు "రీజనల్ సర్వీస్ అవార్డు ఫర్ పల్స్ పోలియో"

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణానికి చెందిన డాక్టర్ కొండవీటి రామకోటయ్యకు రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ "రీజనల్ సర్వీస్ ఫర్ పల్స్ పోలియో (శ్రీ 24-25" అరుదైన అవార్డు లభించింది. ఈ మేరకు స్థానిక కెసిపి వెలగపూడి లక్ష్మణ దత్ ఔటర్ ఆడిటోరియంలో రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ డాక్టర్ కొండవీటి రామకోటయ్య గత 25 సంవత్సరాలుగా నాటు పడవల ద్వారా అటవీ మార్గంలో నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న, వలస ప్రాంతాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు ప్రతి ఏటా రోటరీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు, పోలియో డ్రాప్స్ వేసి పోలియో రహిత ప్రపంచం కోసం డాక్టర్ రామకోటయ్య పాటుపడే వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ అవార్డును ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ కేపీ రంగారావు, కెసిపి జీఎం వి. వెంకట రమణ, డిస్ట్రిక్ట్ అవార్డు కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణు బాబు, అసిస్టెంట్ గవర్నర్ సుమిత్ర కుమార్, ప్రెసిడెంట్ కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్లు ఇక్కుర్తి శంకర్, తిర్లిక శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఆర్గనైజర్ పఠాన్ నాగూర్ వలి, రోటరీ సభ్యులు, కెసిపి హెచ్.ఆర్. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు

తాగునీరు విషయంలో అపోహలు తొలగించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలో తాగునీటిని అందించే ప్రక్రియలో ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ తాగునీరు అందించాలని, ఏ మతానికి చెందిన ప్రార్థనా మందిరానికైనా ఏ స్వచ్ఛంద సంస్థ కైనా అవసరమైన మోతాదులో త్రాగునీటిని సరఫరా చేయాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధా కృష్ణ మున్సిపల్ పాలకులు,అధికారులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో కొన్ని ప్రార్థన మందిరాలకు నీటి సరఫరా చేయవద్దని అధికారులు ఆదేశించినట్లు వస్తున్న వార్తలకు సంబంధించి మున్సిపల్ అధికారులు, పాలకులు వెంటనే వివరణ ఇవ్వాలని ప్రజలలో ఎలాంటి అపోహలు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులు చేపట్టాలని రాధాకృష్ణ సూచించారు. ప్రార్థనా మందిరాలకు నీటి సరఫరా నిలిపి వేయమని ఆదేశించారనే వార్త నిజం కానప్పుడు ఖండించాలని వారి మనసుల్లో ఉన్న అపోహను పోగొట్టాలని అధికారులను కోరారు.

వేసవి విజ్ఞాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం: వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా సోమవారం ఆరవ రోజు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరానికి విశేష స్పందన వచ్చిం దని బృందావన గార్డెన్స్ మహిళ బాలల గ్రంథాలయం అధికారులు బి శకుంతల, పి.సత్య శిరీషలు పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా బాలల గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నయీంబాషకు మాతృవియోగం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దివంగత షేక్ కరీముల్లా సతీమణి, 21వ వార్డు మాజీ కౌన్సిలర్ నయీంబాషా మాతృమూర్తి షేక్ శంషాద్ బేగం(63) సోమవారం హఠాత్ మరణం పొందారు. శంషాద్ బేగం మరణ వార్త తెలియగానే పొన్నూరు పట్టణానికి చెందిన పలువురు ప్రింటింగ్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు స్వగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వికలాంగులకు కొత్త చట్టాలు

విశాలాంధ్ర- తాడికొండ : వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వారి కోసం కొత్త చట్టాలు వచ్చాయని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం వికలాంగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులను ఉద్దేశించి శ్రావణ కుమార్ మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. వైద్య పరీక్షల అనంతరం వికలాంగులకు ఉచితంగా పరికరాలు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలసిల ప్రసన్న, గుంటుపల్లి మధుసూదన్ రావు, ఎంపీడీఓ కె.సమతవాణి, అధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించండి

- జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు, వైస్ ప్రెసిడెంట్ జి.వనజ డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 8వ రోజు కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమస్యలు చెప్పకోవడానికి వచ్చిన ఉద్యోగుల పట్ల చిన్నచూపుగా మాట్లాడటం భావ్యం కాదని అన్నారు. ఇప్పటికైనా మంత్రి, అధికారులు సంఘ నాయకులతో చర్చించి తమ సమస్యల పరిష్కార మార్గాన్ని ప్రకటించాలని కోరారు. ఆరు సంవత్సరాలుగా తమకు ఒక్క రూపాయి వేతనం పెరగకపోగా రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిలు కోసం ఇలా సమ్మె రూపంలో తమ బాధను ప్రభుత్వానికి వ్యక్తపరుస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో సీహెచ్ ఓలు, ఇతర కేడర్లను కించపరుస్తూ కామెంట్స్ పెట్టడం, కేడర్ల మధ్య చిచ్చు పెట్టే రీతిగా రెచ్చగొట్టే ధోరణిలో వ్యాఖ్యలు చేయడంపై తమ అసోసియేషన్ తరుపున సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ప్రజా రోగ్య వ్యవస్థలో పని చేస్తున్న మనమందరం ఒక కుటుంబంలా మెలుగుతూ అవగాహనతో పనిచేస్తూ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఏఐటీ యూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

అడ్వాన్స్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌లో ప్రభుత్వం కీలక ఒప్పందం

- మంత్రి లోకేష్ సమక్షంలో ఒరాకిల్-ఏపీఎస్ఎస్డీసీ నడు ఎంవోయూ

విశాలాంధ్ర-తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి చెందుతున్న ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్ డ్ టెక్నాలజీస్ లో యువతకు శిక్షణ ఇచ్చి, వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేయడానికి ప్రఖ్యాత సంస్థ ఒరాకిల్ తో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒరాకిల్, ఎపిఎస్ఎస్డీసి ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. దీనిద్వారా ఎంపిక చేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్ స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతలో ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాల కోసం చేయూత అందించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. తొలిఏడాది లక్ష మందికి, రెండు, మూడు సంవత్సరాల్లో లక్షన్నర మందికి చొప్పున మొత్తం 4లక్షల మందికి ఒరాకిల్ మై లెర్న్ డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా శిక్షణ ఇస్తారు. ఒరాకిల్ క్లౌడ్ ఎసెన్షియల్స్, ఓసిఐ ఫౌండేషన్స్, ఎఐ ఫౌండేషన్స్, డేటా సైన్స్, క్లౌడ్ సెక్యూరిటీ క్యూరేటెడ్ లెర్నింగ్ పాత్స్ పై శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. అప్ డేటెడ్ వర్షన్స్ లో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ల కోసం లెర్నింగ్ కంటెంట్ ను ఎప్పటికప్పుడు నవీనీకరణ చేసి అభ్యర్థులకు అందిస్తారు. అదనపు మద్దతు, నెట్ వర్కింగ్ కోసం ఒరాకిల్ యూనివర్సిటీ కమ్యూనిటీలో అభ్యర్థులకు యాక్సెస్ కూడా లభిస్తుంది. ఒరాకిల్ ఇన్ హౌస్ బృందం అభివృద్ధి చేసిన ఈ కోర్సులను నేర్చుకోవడానికి అభ్యర్థులు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఒరాకిల్ అందించే ఎస్ డిఐ సేవలను అభ్యర్థులు నమోదు చేసుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రత్యేకంగా వెబ్ సైట్ రూపొందిస్తుంది. ఒరాకిల్ నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు లోబడి అభ్యర్థులను ఎంపికచేస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండి అండ్ సిఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దినేష్ కుమార్, ఒరాకిల్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్రకుమార్, సీనియర్ సేల్స్ డైరక్టర్ దేబప్రియ నందన్, వైస్ ప్రెసిడెంట్ (జపాక్ స్కిల్ డెవలప్ మెంట్) తపన్ రాయ్, టెరిటరీ సేల్స్ మేనేజర్ షకీల్ అహమ్మద్ మొహమ్మద్, ప్రిన్సిపాల్ క్లౌడ్ ఆర్చిటెక్ట్ వెంకటశివ నక్కా, కంట్రీ హెడ్ అశ్లేష ఖండేపార్కర్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : కలెక్టర్ అరుణ్ బాబు

"మీ కోసం"లో ప్రజల నుంచి 291 అర్జీలు

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 291 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ సూరజ్,డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

CHANGE OF NAME

I, DEEPIKA REDDY W/o. N.Gummi Reddy, presently residing at D1 plus 6/1, Kaiga Township, Karwar Taluk, Mallapur-VPO, Uttara Kannada Dist, Karnataka and Permanent residing at Tenali, Andhra Pradesh. state that, My name was erroneously recorded in my various records i.e., Property records, Children Birth Certificates and Secondary School Certificates as V.S Deepika, V.S Deepika Reddy, S.Deepika, Sannapureddy Deepika, K.Deepika and Kencha Deepika. The above said names are pertaining to me only. **But as per my Aadhar Card No.8295 8085 6106 My Correct Name is DEEPIKA REDDY.** Hereafter all documents & correspondence will be continued as **DEEPIKA REDDY.**

మెష్‌లు ఏర్పాటు చేయండి : నగర కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో వార్డు సచి వాలయాల వారీగా ప్రతి డ్రైన్ మేజర్ డ్రైన్‌లో కలిసే కల్వర్ట్ ప్రాంతంలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు రాకుండా మెష్‌లు ఏర్పాటు చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇంజినీరింగ్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన డ్రైన్లలో వ్యర్థాలు నిలిచి వర్షాకాలం తీవ్ర సమస్యగా మారుతుందని, అంతర్గత డ్రైన్ల నుంచి వ్యర్థాలు నేరుగా మేజర్ లేదా అవుట్ ఫాల్ డ్రైన్‌లోకి రాకుండా మెష్‌లు ఏర్పాటు చేయాలన్నారు. వార్డు సచివాలయాల వారీగా రెండు రోజుల్లో ఎన్ని ప్రాంతాల్లో మెష్‌లు ఏర్పాటు చేయాలో నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి పనిని ఏఈ, డీఈఈలు అకనాల్జ్ చేయాలని, తదుపరి పనులకు సంబందించి పూర్తి భాద్యత వారిదేనన్నారు. పూడికతీసే సమయంలో డ్రైన్లపై ఆక్రమణలను పట్టణ ప్రణాళిక అధికారుల సమన్వయంతో తొలగించాలన్నారు. అలాగే వీధి దీప లకు సంబంధించి ఇప్పటి వరకు సచివాలయం పరిధిలో ఎన్ని ఉన్నాయి, ఎన్ని పని చేయడం లేదు, నూతనంగా లైన్లతో సహా ఎన్ని కావాలి తదితర వివ రాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే గార్బేజ్ వల్నరబుల్ పాయిం ట్స్ వద్ద గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేయాలని, మ్యాట్‌లు ఉన్న ప్రాంతాల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచిం చారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాస్, డీసీపీ సూరజ్ కుమార్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాష, సూపరిండెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

- మంత్రి లోకేష్ ఆదేశాలతో రూ.50లక్షలు సాయం చేసిన సంపత్ కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి: మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రం సంపత్ కుమార్, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. సీనియర్ నాయ కులు మాదల రమేష్ సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో గుర్రం సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిప్పాన్ కోయి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాన్ ఆర్గనైజేషన్ సంస్థలు సహకారంతో రూ.50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. చదువుకున్న గ్రామాన్నికి ఏదైనా న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో కమ్యూనిటీ భవనానికి తన వంతు సాయం చేసినట్లు చెప్పారు. అన్నికులాలకు సమప్రాధాన్యం ఇస్తూ వారి సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, నిర్మాన్ ఆర్గనైజేషన్ ప్రతి నిధులు యలవర్తి సాయికుమార్, దినేష్ కుమార్, ఫాదర్ గగారిన్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాళ్ల శివ రామయ్య, కమ్యూనిటీ హాలు నిర్మాణ కమిటీ అధ్యక్షులు దొప్పల కోటేశ్వరరావు, కార్యదర్శి దగ్గుబాటి నెహెమ్యా, సభ్యులు గుడిమెట్ల మరియ దాసు, మాజీ సర్పంచులు చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, అన్నే చంద్రశేఖర్, శివాలయం బోర్డు చైర్మన్ మద్దుకూరి రమేష్, కాంట్రాక్టర్ గద్దె హరిష్, లాం విక్టర్ బాబు, గెడ్డం శ్రీనివాసరావు, గుడిమెట్ల వెంకటేష్, జాలాది సందీప్, సానం రఘు, కట్టా దుర్గారావు, గెడ్డం శ్రీను, గుడిమెట్ల యల్లయ్య, బుర్రా ధనరాజ్, అరుణ్ దత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రకటన (నోటిఫికేషన్)

రూలు 22(2) (బి) (VI)

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా ది గుంటూరు ఉమెన్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్,గుంటూరు ఎన్నికల షెడ్యూలు ఈ దిగువ తెలుపబడిన విధంగా ఉంటుంది.

షెడ్యూలు: ఎన్నికల తేది : 26-05-2025

ఎన్నికలు జరుగు ప్రదేశము: ది గుంటూరు ఉమెన్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కార్యాలయ భవనము, గుంటూరు

సమయము : ఉ.11.00 గంటల నుండి మ.2.00 గంటల వరకు

నామినేషన్ల స్వీకరణ గడువు, ప్రదేశము: సంఘ కార్యాలయము ది.17-05-2025,

సమయము: ఉ.10.00 గంటల నుండి మ.1.00 గంటల వరకు

నామినేషన్ల స్క్రూటిని : **ది.18-05-2025**

నామినేషన్ల ఉప సంహరణ : **ది.19-05-2025**

ఆఫీసు బేరర్ల ఎన్నిక : **ది.27-05-2025**

(మిగతా అన్ని వివరములకు ఎన్నికల అధికారిగారిని గానీ, బ్యాంకు సెక్రటరీ గారిని గాని సంప్రదించగలరు).

(సం) డి.యం. రామారావు

ఎన్నికల అధికారి మరియు విశ్రాంత సహకార సంఘముల అసిస్టెంట్ (రిటైర్డు) రిజిస్ట్రారు-గుంటూరు

ఘనంగా కార్ల్ మార్క్స్ 207వ జయంతి

విశాలాంధ్ర - తుళ్ళూరు: తుళ్లూరు మండలం రాయపూడి గ్రామంలో కార్ల్ మార్క్స్ 207వ జయంతిని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ, "మార్క్స్ కార్మికుల శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా గొప్ప సిద్ధాంతాలు రచించారు" అన్నారు. ఈశ్వరరావు మాట్లాడుతూ, "ప్రపంచ మేధావిగా మార్క్స్ వర్గపోరాట సిద్ధాంతంతో ప్రపంచ ప్రజలను ప్రభావితం చేశారు. శ్రామిక వర్గ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం" అని తెలిపారు.ఈ కార్యక్రమం లో పలు వురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గుంటూరుజిల్లా, తుళ్ళూరు గ్రామ కాపురస్తురాలైన కొట్టె హరీష్ గారి భార్య కొట్టె జగద్విత గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు తన ఆస్థి తాలూకు ఒరిజినల్ దఖలుదస్తావేజు నెం.1372/2005 ది.19-05-2005 (తాడికొండ యస్.ఆర్.ఓ)ను తీసుకొని ది.02-05-2025న తుళ్ళూరు బస్టాండ్‌కు వెళుతుండగా లైబ్రరీ సెంటర్ వద్ద జారి పడిపోయినది. కనుక ఎవరికైననూ సదరు ఒరిజినల్ దస్తావేజు దొరికినయెడల క్రింద తెలుపబడిన అడ్రస్ నందు తెచ్చి ఇవ్వగలరు. అట్లు గాక ఎవరైననూ సదరు దస్తావేజు ఉపయోగించి ఎట్టి అన్యాక్రాంతములైన చేసినయెడల సదరు వ్యక్తులు నాక్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు మరియు సదరు అన్యాక్రాంతములు నాక్లయింటును బంధింపజాలవు అని తెలియ పరటమైనది.

GOVINDU SUDHA MADHURI, Advocate,
Flat No:201, Hanuman Heights,
Anjaneyapet 3rd lane, Amaravathi Road,
Guntur,Cell:9440260307

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల ఇ-వేలం విక్రయ నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన ఈ కింద ప్రస్తావించిన స్థిర ఆస్తులు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సదరు హామీగా పెట్టిన ఆస్తులను 'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', "ఏముంటే అది', 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది.
మేము https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వ. నం.	ఎక్కౌంట్ నం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేరు	13(2) సెక్షన్ కింద డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి & తేదీ మరియు భౌతిక స్వాధీనత తేదీ	ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (రూ.లలో)	ఇ-వేలం తేదీ మరియు సమయం, ఇఎండి సమర్పణకు చివరి తేదీ, తనిఖీ తేదీ
1.	HL0000000005316 లక్ష్మీ పావని తవిటి (రుణగ్రహీత) వీరాంజనేయులు తవిటి (సహ-రుణగ్రహీత)	డిమాండ్ నోటీసు తేదీ: 15-04-2021 & మొత్తం 31-03-2021 నాటికి రూ.4596612 + వడ్డీ, వ్యయం వగైరా & 18-05-2024	టి.ఎస్.నం. 806, గుంటూరు డోర్ నంబర్లు. 16-11-3 మరియు 16- 11-3/1 (పాతది) ప్రస్తుత డోర్ నంబర్ 16-11-4, మునిసిపల్ వార్డ్ నంబర్ 7, బ్లాక్ నంబర్ 9, అసెస్మెంట్ నంబర్లు 21927 (పాతది) మరియు 73065 (కొత్తది) వెన్నంవారి వీధి, పాత గుంటూరు, మునిసిపల్ కార్పొరేషన్ గుంటూరు వెనుకవైపు, ఆంధ్రప్రదేశ్- 522001	రూ.7272090/- రూ.727209/-	21-05-2025, సమయం: ఉ.11.00 గం. నుంచి సా.4:00, 20-05-2025 సా.5:00 గం. వరకు. 09-05-2025

1. ఆసక్తిగల పార్టీలు / బిడ్డర్లు అందరూ https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది.ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాగోరు బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)ను సంప్రదించవచ్చు. చిరునామా: ప్రధాన కార్యాలయం: బి-705, వాల్ స్ట్రీట్ -2, ఓరియంట్ క్లబ్ ఎదుట, గుజరాత్ కాలేజీ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380 006, గుజరాత్ (ఇండియా). సంప్రదింపు వ్యక్తి : శ్రీ రామ్ శర్మ, కాంటాక్ట్ నంబర్: 8000023297/9265562818/9265562821/079-68136842/6869. ఇమెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net, support@auctiontiger.net.
2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontiger.net ని సందర్శించండి.
3. ఆస్తి గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి - సత్యనారాయణ గుంపుల/నీలపల్లి రాజు రెడ్డి సంప్రదించండి. 9949600034/900923339

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం ఇది చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 06.05.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము : గుంటూరు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

బాలికల భవితకు కిశోరి వికాసం

విశాలాంధ్ర-నరసరావు పేట: యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్‌కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ వేసవి కార్యక్రమం మొత్తం విజ్ఞానవంతం గా,ఆనందోత్సాహంగా ఉండాలని దీనిలో ప్రతీ కిశోర బాలిక పాల్గొనేలా చూడాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపండి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కమ్యూనిస్టు, దళిత, బహుజన, మైనారిటీ సంఘాల వినతి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ శాంతి చర్చల కమిటీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి వినతిపత్రాన్ని సమర్పించారు. మధ్య భారతంలో ఆదివాసులపై కొనసాగిస్తున్న మారణకాండను ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, హింసను విడనాడి మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరిపేందుకు తగు చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీలు, దళిత బహుజన, మైనారిటీ సంఘాల ప్రతినిధులు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది వైకే, సీఎల్‌సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, పీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కొండారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్, బీడీపీ రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ డెన్నిస్ రాయ్, సీఎల్సీ నాయకులు వి.ప్రభాకర్, పీకేఎం నాయకులు వున్నం రాణి, ఏబీఎంఎస్ నాయకులు బి.అంజమ్మ, ఏపీ బీసీ మహా జనసభ నాయకులు ఉగ్గం సాంబశివరావు, విరసం నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్, పీడీఎం నాయకులు డి.సుధాకర్, పీకేఎస్ నాయకులు డి.రామకృష్ణ, బీఎంఎస్ నాయకులు జీఆర్ భగత్ సింగ్, పీకేఎస్ నాయకులు నన్నం పోతురాజు, డి.వీరేశలింగం, సీఎల్సీ నాయకులు శిఖనం చిన్న, ఆంతోని తదితరులు పాల్గొన్నారు.

రాఘవయ్య మాస్టార్‌కి నేతల నివాళి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పెదకూరపాడు మండలంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన ముసునూరు వీరారాఘవయ్య(99) గత నెల 23వ తేదీన వయోభారంతో గుంటూరులో మరణించారు. గుంటూరు అమరావతి రోడ్డు ఫీవర్ ఆసుపత్రి వెనుక వీరారాఘవయ్య కుమారుడు, జిల్లా రైతు సంఘం నాయకుడు రమేష్ బాబు స్వగృహంలో సోమవారం సంస్మరణ కార్యక్రమం జరిగింది. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, గుంటూరు, పల్నాడు జిల్లాల సీపీఐ కార్యదర్శులు జంగాల అజయ్‌కుమార్, ఎ.మారుతీవరప్రసాద్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, జర్నలిస్టు యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, సీపీఐ నాయకులు జి.సురేష్‌బాబు, రావుల అంజిబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, నాయకులు విఠల్ రెడ్డి, అరసం నాయకులు శరశ్చంద్ర తదితరులు రాఘవయ్య మాస్టర్‌కు నివాళులర్పించారు.

దాడులను ఖండించి ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్స్, నాలుగో తరగతి ఉద్యోగులు, టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు , ఆఫీస్ సిబ్బంది ట్రైనీ డాక్టర్ల నుండి ప్రొఫెసర్ స్థాయి ఉద్యోగుల వరకు వారివారి విభాగాలలో శక్తి వంచన లేకుండా మానవసేవే మాధవ సేవగా భావించి నిరుపేద రోగులకు విశిష్టమైన సేవలు అందిస్తున్నారన్నారని పారా మెడికల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసో సియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు అన్నారు. సమన్వయం పాటించని పేషెంట్ తాలూకా అటెం డర్లు కొంత మంది మద్యం సేవించి, రికమండేషన్ల సాకుతో విధుల్లో ఉన్న ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తూ.. దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన ఎప్పుడు ఏం జరుగుతుందో అని జిజిహెచ్‌లో పని చేస్తున్న ఉద్యోగులు భయంతో విధులు నిర్వహిం చాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి కొన్ని ప్రత్యేకమైన చట్టాల ద్వారా ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తించిన దుర్భాషలాడిన.. దాడులకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు తీసుకోవాలని పారామెడి కల్ ఔట్సో ర్సింగ్ ఎంప్లాయిస్ అసో సియేషన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వికి అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అసో సియేషన్ రాష్ట్ర సెక్రటరీ ఎన్.నాగరాజు, రాష్ట్ర ఎగ్జి క్యూటివ్ మెంబర్ నాగు నాయక్, వైస్ ప్రెసిడెంట్ షేక్ పాచ్చా, జాయింట్ సెక్రెటరీ బసవ సాంబయ్య, ఆప్తమాలజీ టెక్నీషియన్ జ్యోతి రాజు, డెంటల్ టెక్నీషియన్ శ్రీరామ్ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.35 వేలు అమలు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి డిమాండ్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : ప్రస్తుతం నిత్యవసర ధరలు రోజురోజుకి పెరిగిపోతున్న నేపథ్యంలో కనీస వేతనం రూ. 35 వేలు ఇచ్చి తీరాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపులో భాగంగా గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో కనీస వేతనం రూ. 35 వేలు డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత నాగరిక సమాజంలో ఒక కుటుంబం గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలంటే కనీసం రూ. 35 వేలు జీతంతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో సుమారుగా 10 సంవత్సరాల నుంచి కనీస వేతన బోర్డును, సంబంధిత మెంబర్లను నియమించకుండగా ప్రభుత్వం కార్మిక వర్గానికి అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా కొద్దిపాటి వేతనాలు ఇస్తున్న ప్రభుత్వ సంబంధిత అనేక విభాగాలకు సంబంధించి పది నెలలు, సంవత్సరంపైన నేటికి కార్మికులకు జీతాలు బకాయిలు ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావులు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగస్తులకు ఒకటో తేదీ నాటికి జీతాలు విడు దల చేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట మాల్యాద్రి, పుప్పాల సత్యనారాయణ, రావుల అంజి బాబు, జి.సురేష్ బాబు, మంగా శ్రీనివాసరావు, కురాకుల రాంప్రసాద్, కాయల రామారావు, దేగల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ గతిని మార్చిన కార్ల్‌మార్క్స్

విశాలాంధ్ర - పొన్నూరు : కమ్యూనిస్టు ప్రణాళిక రూపకర్త ప్రపంచ మేధావి తత్వవేత్త కార్ల్‌మార్క్స్ 207వ జయంతి సందర్భంగా సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ సీపీఐ కార్యాలయం వద్ద ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి షేక్ రసూల్ అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక ఆర్థిక అసమానతలకు అశాస్త్రీయ భావనలకు, మూఢవిశ్వాసాలకు ప్రధాన మూల కారణం ఈ దోపిడి వర్గాలు అన్నారు. శ్రామిక ప్రజల శ్రమలను శ్రమ దోపిడీ చేయడం, వారి దోపిడి సంస్కృతిని వ్యాపింప చేయడం వల్లే అని అన్నారు. ఆయన చిన్నప్పటి నుంచి అభ్యుదయ భావన వైపు చూసేవారని శ్రమ దోపిడిని శ్రమ విలువను కనిపెట్టిన సిద్ధాంతవేత్త అని అన్నారు. ఆయన రాసిన కమ్యూనిజం సిద్ధాంతాన్ని ఆచరించిన అనేకమంది నాయకులు వారి వారి దేశాలలో ఆచరణలో పెట్టి విప్లవం ద్వారా కమ్యూనిస్టు పరిపాలన తీసుకొచ్చారని ఆరేటి అన్నారు. గేయరచయిత, ప్రజానాట్య మండలి కళాకారుడు దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్ల్‌మార్క్స్ కార్మిక వర్గ సిద్ధాంతాన్ని విశ్వ వ్యాప్తం చేసి ఈ భూమీ మీద ఎర్రజెండా ఎగరేసి ఈ భూమి ఉన్నంతవరకు దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ప్రత్యామ్నాయము అని నిరూపించాడని అన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, కరీం తదితరులు పాల్గొన్నారు.

మిల్క్ డైయిరీలో చోరీ..

నగదు, బంగారు ఆభరణాలు అపహరణ

విశాలాంధ్ర - మంగళగిరి: మంగళగిరి పట్టణంలోని మెయిన్ బజార్‌లోని సరోజినీ మిల్క్ డైయిరీ, పార్లర్, ఫ్యాన్సీ షాపులో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దుకాణ యజమాని టీ శైలజ తెలి పిన వివరాల మేరకు, ఆదివారం రాత్రి 10.30 గంటలకు యథావిధిగా దుకాణాన్ని మూసి వేశారు. సోమ వారం తెల్లవారు జామున 4 గంటలకు పాలు విక్రయిం చేందుకు వచ్చి చూడగా, దుకాణ షట్టర్ పగల గొట్టి ఉంది. దుకాణం లోపలికి వెళ్లి చూడగా గల్లా పెట్టిలోని రూ.20 వేలు నగదు, 9 గ్రాముల చెవి పోగులు, 2 సెల్ ఫోన్లను ఎత్తుకు పోయారు. దుకాణ షట్టర్ గల్లా పెట్టి పగలగొట్టిన రాడ్డును దుండగులు దుకాణంలోనే పడవేసి పరారైనట్లుగా తెలుస్తోంది. రూ. 20,000తో పాటు అపహరించక పోయిన బంగారు వస్తువులు, సెల్ ఫోన్ల విలువ రూ. 80వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వినోద్ కుమార్ తెలిపారు.

అనిల్ కుమార్‌ను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: నిడదవోలు లో పేద ముస్లిం అయిన వలిభాషాను కిరాతకంగా హత్య చేసిన అనిల్ కుమార్‌ను కఠినంగా శిక్షించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి ఒక ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో వలి భాషా కుమార్తెను అనిల్ కుమార్ లైంగిక వేధింపులకు గురి చేశాడని అప్పుడు వలి భాష కేసు వేస్తే ఫోక్సో కేసు కింద నమోదు చేశారని, బెయిల్ పై బయటికి రావటం జరిగిందనీ ఖాజావలి తెలిపారు. న్యాయ స్థానంలో విచారణ జరుగుతుందని అయితే కేసు ఉపసంహరించుకో మని అనిల్ కుమార్ వలిబాషాను బెదిరిం పులకు గురి చేస్తున్నాడని దీనిని పెద్ద మనుషుల దృష్టికి వలిభాషా తీసుకెళ్లారని రాజికి రావటం లేదని కక్ష పెంచుకున్న అనిల్ కుమార్ నిన్న ఉదయం వలిబాష ను కిరాతకంగా హత్య చేశారని ఖాజావలి తెలిపారు. వలి భాష పేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని వంట మనిషిగా పనిచేస్తున్నాడని, అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వలిబాషా మరణంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయినది అని ఖాజావలి అన్నారు. అనిల్ కుమార్ ను కఠినంగా శిక్షించడమే కాకుండా ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, వెంటనే ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఖాజావలి డిమాండ్ చేశారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత స్పందించాలని, నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మైనార్టీలపై దాడులు ఆగటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడికి కఠిన శిక్ష పడేవిధంగా పోలీసులు వ్యవహరించాలని ఆయన కోరారు.

మద్యం కుంభకోణంలో కేసినేని చిన్నికి సంబంధించిన వారిపై విచారణ చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో విజయవాడ ఎంపీ కేసినేని చిన్నికి సంబంధించిన వ్యక్తులు వ్యాపార లావాదేవీలు ఉన్నాయని వస్తున్న ఆరోపణలపై సీబీఐ విచారణ జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వం తాలూకా సుమారు 3200 కోట్లకు పైగా నిధులు మద్యం కంపెనీలనుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సలహాదారుడైన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ద్వారా సేకరించారు అన్న ఆరోపణలు వచ్చిన పరిస్థితుల మీద విచారణ చేస్తున్న సిట్ నివేదిక ప్రకారం కొత్త మద్యం విధానం వలన లబ్ధి పొందిన మద్యం కంపెనీలనుంచి కిక్ బ్యాక్ ల ద్వారా వచ్చిన అవినీతి డబ్బును డొల్ల కంపెనీల ద్వారా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో రియల్ ఎస్టేట్లో పెట్టడం జరిగిందన్నారు.కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై విచారణ జరుగుతున్న సమయంలో, చిన్ని కుటుంబ సభ్యులు,కసిరెడ్డి కలిసి "ప్రైడ్ ఇన్ఫ్రా ప్రి ఎల్ఎల్‌బి" అనే కంపెనీ గతంలో ప్రారంభించిన విషయం బయటకి వచ్చిందని అన్నారు .3200 కోట్లు సంబంధించి డబ్బులను సేకరించే పరిస్థితిలో కసిరెడ్డి అలాగే టీడీపీ నాయకుడు అయి ఉండి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సలహాదారులుగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో కలిసి వ్యాపారం చేసే పరిస్థితులలో కేశినేని చిన్ని ఉన్నారా అని ప్రశ్నించారు.ఒక చార్టెడ్ అకౌంట్ గా వీళ్లిద్దరు కూడా బినామీలే వీళ్ళ మీద బినామీ చట్టం ఉపయోగించి వీళ్లిద్దరి వెనక ఉన్న పెద్ద తలకాయలు ఎవరు అన్నది రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయాన్ని మాజీ ఎంపీ కేశినేని నాని కూడా సోషల్ మీడియాలో వెల్లడించినట్లు తెలిపారు. అలాగే నాని, మరిన్ని డొల్ల కంపెనీల వివరాలను కూడా బయటపెట్టారని అన్నారు.లోకేష్, జైషాలతో చిన్ని సన్నిహితంగా వ్యవహరిస్తున్నారని,ఈ స్థితిలో టీడీపీ నాయకత్వం చిన్ని పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చిన్ని పై ఇన్ని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సీబీఐ విచారణ చేపట్టాలన్న డిమాండ్‌తో త్వరలోనే కేంద్రానికి లేఖ రాస్తామన్నారు.

వేసవి శిక్షణలో విద్యార్థులకు యోగ

విశాలాంధ్ర-ఘంటసాల: కృష్ణా జిల్లా గ్రంధాల సంస్థ శాఖా గ్రంథాలయం ఘంటసాల నందు వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ చెప్పటం జరిగింది. అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్కిప్పింగ్ పోటీల తో పాటు యోగా నేర్పించడం జరిగినది . ఈ యోగాతో మానసిక ప్రశాంతత ఉల్లాసం లభిస్తుందని గ్రంథాలయాధికారి ఎం శరత్ కుమార్ విద్యార్థులకు తెలిపారు.

వేసవి శిబిరంలో క్రీడాపోటీలు

విశాలాంధ్ర-ఘంటసాల: కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం కొడాలి నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించడం జరిగినది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల యొక్క జీవిత చరిత్ర గుర్చి గ్రంథాలయ అధికారి ఎం సుబ్బారావు వివరించడం జరిగింది. పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

భారత క్రీడా ఏఐ విప్లవానికి శక్తివంతమైన వేదిక ఫాంటసీ స్పోర్ట్స్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీ పేట : భారతదేశం గ్లోబల్ ఏఐ హబ్‌గా మారాలనే దృష్టితో, కొలంబియా విశ్వవిద్యాలయంలో కంప్యూటింగ్ %d% ఏఐ వైస్-డీన్ ప్రొఫెసర్ విశాల్ మిశ్రా, వేవ్స్ 2025 సమ్మిట్‌లో "ఫాంటసీ స్పోర్ట్స్ యాజ్ ఎ క్యాటలిస్ట్ ఫర్ ఇండియాస్ ఏఐ రివల్యూషన్ ఇన్ స్పోర్ట్స్" అనే వైట్ పేపర్‌ను ఆవిష్కరించారు. ఎఫ్ ఐ ఎఫ్ ఎస్ స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్ సలహాదారుగా ఆయన వ్యవహరిస్తున్నారు. కాగా, ఫాంటసీ స్పోర్ట్స్ ద్వారా ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై ఈ పేపర్ దృష్టి సారించిందన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విశాల్ మిశ్రా మాట్లాడుతూ... "ఫాంటసీ స్పోర్ట్స్ కేవలం వినోదం మాత్రమే కాదు. ఇవి భారతదేశంలో ఏఐ అభివృద్ధికి అనువైన, అందరికీ అందుబాటులో ఉండే శక్తివంతమైన వేదికగా వర్ణించారు. క్రీడలను డేటా సైన్స్ ప్లేగ్రౌండ్‌గా మార్చడం ద్వారా, మేము తదుపరి తరం ఏఐ నైపుణ్యాన్ని పెంపొందించవచ్చన్నారు. ఎఫ్ ఐ ఎఫ్ ఎస్ స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్... ఇండియా ఏఐ అప్లికేషన్ డెవలప్‌మెంట్ లక్ష్యాలు, భవిష్యత్తు నైపుణ్య లక్ష్యాలకు మద్దతు అందించడమే కాకుండా, ఎలైట్ టీంలకే పరిమితమైన ఏఐ ఆధారిత ఇన్నోవేషన్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే సామర్థ్యం ఫాంటసీ స్పోర్ట్స్ వేదికలకు ఉందని కూడా నిరూపించింది." అని పేర్కొన్నారు. ఫాంటసీ స్పోర్ట్స్ వంటి అందరికీ అందుబాటులో ఉన్న వేదికలు, అలాగే గేమ్‌థాన్ వంటి కార్యక్రమాలు.. దేశానికి క్రీడలు మరియు సమాజం కోసం విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో సహాయపడే దృఢమైన, సమగ్ర ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు అవకాశం కల్పిస్తాయన్నారు. ఈ విధంగా, క్రీడలు, ఏఐ మరియు సమాజం మధ్య అనుసంధానం పెరిగి, దేశంలో సమగ్ర అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఉంటాయన్నారు.

అమేజాన్ ఇండియా గ్రేట్ సమ్మర్ సేల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మే 1వ తేదీ మధ్యాహ్నం నుండి రాబోతున్న గ్రేట్ సమ్మర్ సేల్ కోసం అమేజాన్ ఇండియా బ్లాక్ బస్టర్ డీల్స్ స్ ను వెల్లడించింది. "అత్యంతగా అంచనా వేయబడిన ఈ సేల్ కు శామ్ సంగర్ ఏఐ సహ మద్దతునిస్తోంది. ఈ సీజన్ లో షాపర్స్ కు ఆనందపరచడానికి ప్రముఖ బ్రాండ్లలో సాటిలేని విస్తృతమైన డీల్స్ ను తెచ్చింది. శామ్ సంగ్ ఏఐ ఇంటెల్ నుండి ప్రీమియం టెక్నాలజీలో, శామ్ సంగ్ ఉపకరణాలు అండ్ టీవీ, టిసియల్ , హైసెన్స్ నుండి ఆధునిక హోమ్ ఎంటర్ టైన్మెంట్ పరిష్కారాలు, టాటా ఉత్పత్తులు, మజిల్ బ్లేజ్, వోలిన, హుల్ కెల్లాగ్స్, బోట్ నుండి నమ్మకమైన వినియోగదారు అభిమానించే వాటి నుండి కస్టమర్లు ప్రముఖ ఆఫర్లను అన్వేషించవచ్చు.

విజయవాడలో అప్రిలియా టువోనో 457 విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొత్త అప్రిలియా టువోనో మార్కెట్లోకి వచ్చింది. వెస్పా, అప్రిలియా కోసం కేంద్రంగా వెలుగొందుతున్న విజయవాడలోని ఇన్నోవియా మోటార్స్ వద్ద, విజయవాడ మార్కెట్ కోసం అప్రిలియా టువోనో 457ను అందుబాటులోకి వచ్చింది. నోయిడ్‌లో రూపొందించబడిన మోడల్ అయిన ఆర్ఎస్457తో తమ వినోద కోరికను అర్థం చేసుకోవడంతో పాటుగా అందుకు అనుగుణంగా వాహనం తీర్చిదిద్దిన అప్రిలియా నైపుణ్యానికి యువ మోటర్‌సైకిలిస్టులు ఇప్పటికే తమ ప్రశంసలను కురిపిస్తున్నారు. వాహన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ రావు, పియాజియో వెహికల్స్ రీజినల్ మేనేజర్ ఎం. క్రాంతి కుమార్, ఇన్నోవియా మోటర్స్ ఎండి శ్రీ ఎం. భాస్కర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

పెహల్గాం మృతులకు దైవసేవకుల నివాళులు

విశాలాంధ్ర-చల్లపల్లి : పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకుల కుటుంబాలకు ఇమ్మానియేల్ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నివాళులు అర్పించారు. సోమవారం అసోసియేషన్ సమావేశం జరుగ్గా, ఉగ్రదాడిలో మరణించిన కుటుంబాల ఓదార్పుకై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉగ్రవాదం నశించాలనీ, మతసామరస్యం కలిగి ఉండాలనీ, దేశ రక్షణ కొరకు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు పి.సాల్మన్‌రాజు, బిషప్ ఎం. మరియకుమార్, తాతా సత్యమూర్తి, జి.ఏసురాజు, పల్లికొండ ఏసుదాస్, డేవిడ్ గోళ్ళమంద, సాంబశివరావులు పాల్గొన్నారు.

రైతాంగానికి 50% రాయితీపై యంత్ర పరికరాలు

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాలలో రైతాంగానికి 50% రాయితీపై యంత్ర పరికరాలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం ఘంటసాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారి కే మురళీ కృష్ణ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై యంత్ర పరికరాల పంపిణీ చేశారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 96 మంది రైతులకు రూ. 13,03,069 సబ్సిడీతో ట్రాక్టర్లు, రోటోవేటర్లు, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, బుష్ కట్టర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రోత్సాహం అందిస్తోందన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మండల ప్రధాన కార్యదర్శి పరిశే చలపతిరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

తబలా విద్వాంసులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై గాయకుడు మారేపల్లి జోషి పుట్టినరోజు సందర్భంగా స్నేహితులు, సన్నిహితులు, కళా సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. మారేపల్లి జోషి, బివి వీరభద్రరావు, డేవిడ్ రాజు, వెంకటపతి, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ప్రసూన రామన్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, జయప్రభు, చింతకాయల చిట్టిబాబు, కారుమంచి రాజు, జ్ఞాన కిషోర్ తదితరులు ప్రఖ్యాత తబలా విద్వాంసులు ఇశ్రాయేలు, చిట్టిబాబులకు ఘన సన్మానం చేశారు.

బాలసరస్వతికి మేయర్ అభినందన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కూచిపూడి నృత్యంలో 1156 ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం సంపాదించిన మోదుకూరి బాల సరస్వతిని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూచిపూడి నృత్యంలో గత 12 సంవత్సరాలుగా శిక్షణ అభ్యసిస్తూ, అందులో ఇప్పటివరకు 1156 నృత్య ప్రదర్శనలు చేసి గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ బాలరత్న అవార్డు, లెజెండ్ అవార్డు, నాట్య కళా రవళి, నాట్య మయూరి, నాట్య హంస నందిని, నృత్య తరంగిణి, నాట్య అమృత్యాంజలి, నాట్య కళా హంసిక, ఆజాద్ కా అమృత్ మహోత్సవ, నటరాజ్ అవార్డు ఇలా ఎన్నో అవార్డులు అందుకున్న బాల సరస్వతిని స్ఫూర్తిగా తీసుకొని బాలికలు అన్ని రంగాల్లో రికార్డులు నెలకొల్పాలన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన యువతి మన విజయవాడ నగరవాసి కావటం ఎంతో గర్వకారణమన్నారు. ఆమె సాధించిన ఘనత భారతీయ సంప్రదాయ నృత్య కళకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిందని కొనియాడారు. బాల సరస్వతిని చూసి మరెందరో యువతులు నాట్యంలో, ఇతర సృజనాత్మక రంగాల్లో ప్రోత్సాహం పొందే అవకాశముందని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ తరపున ఆమెకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోదుకూరి బాల సరస్వతి, ఆమె తల్లిదండ్రులు మోదుకూరి నాగేశ్వరరావు, భానుప్రియ పాల్గొన్నారు.

పెన్షనర్స్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: కమ్యుటేషన్ పై హైకోర్టులో పెన్షనర్స్ సంఘాలు వేసిన రిట్ పిటిషన్ కొట్టివేయటం పెన్షనర్స్ సంఘాలకు భారమవుతుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సానె రామ్మోహన రావు పేర్కొన్నారు. కంచికచర్ల విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం సోమవారం సంఘ కార్యాలయంలో రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ కమ్యుటేషన్ రికవరీ 15 సంవత్సరాలు కాకుండా 11 సంవత్సరాల మూడు మాసాలు సరిపోతుందని, కమ్యుటేషన్ 15 సంవత్సరాలు రికవరీ చేయకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని పెన్షనర్స్ సంఘాలు గౌరవ హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. హైకోర్టు పెన్షనర్స్ కమ్యుటేషన్ రికవరీ 15 సంవత్సరాల నిర్ణయం సక్రమేనని, ఏప్రిల్ 28వ తేదీన హైకోర్టు రిట్ పిటిషన్ కొట్టి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వం నవంబర్ 2024 నుండి నిలుపుదల చేసిన వాయిదాలు,15 సంవత్సరాల వరకు కమ్యుటేషన్ చెల్లించాల్సి ఉందని దీనివల్ల పెన్షనర్స్ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్య పరిష్కరించుకోవాలని సంఘాలు ఆశిస్తున్నాయని, ప్రభుత్వం కూడా పెన్షనర్స్ కు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, సిహెచ్ స్వర్ణలత, బి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-చల్లపల్లి : విచక్షణారహితంగా, అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్వచ్ఛ కార్యకర్తలు సోమవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులకు వినతిపత్రం అందచేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు చల్లపల్లితోపాటు పెదకళ్లేపల్లి రోడ్డులోని శివరామపురం వద్ద 2017లో నాటి పెంచిన చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా ఇటీవల నరికివేశారని చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా డ్రైన్లలో పిల్లర్లు వేస్తూ చేపడుతున్న వంతెన నిర్మాణాలను అడ్డుకుని మురుగునీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ కార్యకర్తలు ప్రాతూరి శాస్త్రి, సజ్జా ప్రసాద్, వేముల శ్రీనివాస్ లు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

చల్లపల్లి శ్రీఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి శ్రీఆర్యవైశ్యసంఘం నూతన కార్యవర్గ (2025 – 27) ఎన్నిక జరిగింది. సంఘం 92వ వార్షికోత్సవం సందర్భంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అన్నవరపు పాండురంగారావు, ప్రధాన కార్యదర్శిగా వరదా హరిగోపాల్, కోశాధికారిగా వరదా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా కొల్లిపర సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా విస్సంశెట్టి మారుతీరామ్, కార్యవర్గ సభ్యులుగా తమ్మన సతీష్కుమార్, కొల్లిపర సురేంద్ర, కొల్లిపర నరేంద్ర, ఉడత్తు సురేష్, విస్సంశెట్టి హరీష్, జూపూడి కిరణ్, జల్లూరి ప్రసాద్, తమ్మన సాంబశివరావు, ఉరిమి మణికంఠ, కొల్లిపర రజనిలు ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య సంఘ పెద్దలు కొల్లిపర మధు, నూజెళ్ల బాబు, ఉడత్తు శివరామకృష్ణవరప్రసాద్(బాబు), జూపూడి సాయిలు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పాండురంగారావు మాట్లాడుతూ, పేద ఆర్యవైశ్యుల తోడ్పాటుకు ప్రతినెలా పెన్షన్ పథకం, ఉచిత బియ్యం పంపిణీ, ప్రతిభావంతులకు మెరిట్స్కాలర్‌షిప్ తదితర కార్యక్రమాలు కొనసాగిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమాజహిత ఇతర కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని తెలిపారు.

కూటమి హయాంలో అభివృద్ధి

విశాలాంధ్ర-ఉయ్యూరు : గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన రాష్ట్ర అభివృద్ధి నేడు కూటమి ప్రభుత్వ హయాంలో పరుగులు పెడుతోందని పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కుంటుపడిన అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని, ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో కీలకమైన రహదారులను అభివృద్ధి పరిచామని, మరిన్ని అభివృద్ధి పరిచేందుకు టెండర్లు పిలిచామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, కమిషనర్ నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ జంపాన పూర్ణిమ, పలువురు తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలపై అప్రమత్తం

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: అకాల వర్షాలపై ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నామని, జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో విపత్తుల నిర్వహణ, వ్యవసాయం తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు.వివిధ జిల్లాలకు వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుత పరిస్థితిని, అకాల వర్షాలను ఎదుర్కొనేందుకు తీసుకున్న సన్నద్ధత చర్యలను వివరించారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో పటిష్ట సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించారు.

శాశ్వతమైన పరిష్కారం ఇవ్వాలి

నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డా.చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులు కృతనిశ్చయంతో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ సృజన, ఎస్ఈలు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఇన్‌చార్జి సీఎంవోహెచ్ డాక్టర్ గోపాల్ కృష్ణనాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్మికుల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి: ఉపాధి హామీ పథకం బకాయిలు చెల్లించాలని చల్లపల్లి మండల సీపీఎం కార్యదర్శి యద్దనపూడి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతలు సోమవారం చల్లపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేసి ఎంపీడీవో ఏ.వి.రమణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, ఉపాధి కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలనీ, 100రోజులు పని కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి కొత్తగా జాబ్కార్డులు ఇవ్వాలనీ, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలన్నారు. అన్ని గ్రామాల్లో మేట్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ, పారితోషికాన్ని రూ.5వేలకు పెంచి ఇవ్వాలని కోరారు. కార్మికులకు సంబంధించి అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస అధ్యక్ష కార్యదర్శులు మేడేపల్లి వెంకటేశ్వరరావు, బందారు కోటేశ్వరరావు, సీఐటీయూ కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, గోళ్ల సాంబశివరావు, బళ్ల వెంకటేశ్వరరావు, బొందలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.